

# నేటి నిజం

తెలుగు దినపత్రిక



website2:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

I హైదరాబాద్ గురువారం 7-12-2023 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No.L1/HQ/SD/258/2021-2023 సంపుటి :30 సంచిక:101 పేజీలు:10 వెల: రూ.1/-


# తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ప్రమాణస్వీకారం...

## అభివృద్ధి, సంక్షేమంలో నూతన అధ్యాయానికి శ్రీకారం...

ఈరోజు అనగా తేదీ : 7-12-2023, మ. 1.04 గంటలకు

ఎల్.బి. స్టేడియం, హైదరాబాద్

తెలంగాణ నూతన ముఖ్యమంత్రిగా

**శ్రీ॥ ఎనుముల రేవంత్ రెడ్డి గారు**

మరియు మంత్రివర్గ ప్రమాణస్వీకార మహోత్సవం



ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకై చరిత్ర సృష్టించిన
తెలంగాణ ప్రజానీకానికి హృదయపూర్వక
ధన్యవాదాలు

జారీ చేసిన వారు : స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం.

# జిల్లా కేంద్రాలను హాండీక్రాఫ్ట్స్ ఎక్స్‌పోర్ట్ హబ్‌గా తీర్చిదిద్దలేమా !

## 08-14 డిసెంబర్ "అఖిల భారత హస్తకళల వారోత్సవాలు" సందర్భంగా)

ప్రముఖ సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమర యోధురాలు, మహాత్మాగాంధీ ప్రియ శిష్యురాలైన స్వర్గీయ శ్రీమతి కమలా చటోపాధ్యాయ భారతీయ చేనేత హస్తకళల పట్ల చూపిన ఆదరణ, అంకితభావాలను గుర్తుచేసుకుంటూ ప్రతి ఏట డిసెంబర్ 08-14 తేదీల్లో "అఖిల భారత హస్తకళల వారోత్యవాలు" పెద్ద ఎత్తున నిర్వహించుట ఆనవాయితీగా మారింది. చేనేత, హస్తకళల పట్ల ప్రజలకు ఆదరణ, అవగాహన, ప్రోత్సాహం, చేయూత, బహుళ ప్రచారం, కళాకారులను ప్రోత్సహించడం లాంటి కార్యక్రమాలను ఈ వారోత్సవాల వేదికగా నిర్వహించుట జరుగుతున్నది. భారతీయ హస్తకళల ఉత్పత్తులకు విదేశాల్లో కూడా మంచి ఆదరణ లభిస్తున్న కారణంగా దాదాపు 67,000ల ఎగుమతి కేంద్రాలను ప్రభుత్వాలు ఏర్పాటు చేశాయి. హస్తకళల వారోత్సవాలలో భాగంగా మహానగరాలు, పట్టణాలు, మండల కేంద్రాల్లో హస్తకళా ప్రదర్శనలు నిర్వహించడం, నైపుణ్యం కలిగిన కళాకారుల్ని గుర్తించడం, ఉత్పత్తులను కొనడం, ఉత్సాహపరచడం లాంటి చర్యలు తీసుకుంటున్నారు. హస్తకళల కళాకారులలో ఉచిత నైపుణ్య శిక్షణలు, ఉత్పత్తుల మార్కెటింగ్, ఆర్థిక చేయూత, సాంకేతిక వనరుల కల్పన, కళాకారుల ఉత్పత్తులకు సరైన ధరలను కలిపించడం లాంటి చర్యలు తీసుకోవడానికి 1952లో "అఖిల భారత హస్తకళల బోర్డు"ను కూడా ఏర్పాటు చేశారు.

### హస్త కళలకు నైపుణ్య రంగులు:

అనాదిగా భారత దేశంలో అసంఘటిత హస్తకళల రంగాన్ని సమస్యలు వెంటాడుతున్నాయి. ఆధునిక నైపుణ్య శిక్షణలు అందుబాటులోకి లేకపోవడం, మార్కెటింగ్ వసతులు కల్పించక పోవడం, సరైన ధరలు పలకక పోవడం, గిరాకీ లేకపోవడం లాంటి పలు సమస్యలు ఈ రంగాన్ని పట్టి పీడిస్తున్నాయి. దేశ హస్త కళారంగంలో 7 మిలియన్ల శ్రామికులు, కళాకారులు పని చేస్తున్నారు. ఈ హస్తకళా నిపుణుల్లో 56 శాతం మహిళలు, 44 శాతం పురుషులు, అందులో 21 శాతం యస్‌సిలు, 8 శాతం యస్‌టీలు, 52 శాతం ఓబిసీలు దేశవ్యాప్తంగా విస్తరించబడి ఉన్నారు. హస్తకళల్లో చేనేత వస్త్రాలు, లెదర్, కలప, లోహాలు, బంక మట్టి, ఎముకలు, కొమ్ములు, గవ్వలు, గాజులు, శిల్పాలు, కార్పెట్లు, జరీ ఉత్పత్తులు, పేయింటింగ్‌లు, నార వస్తువులు, వెదురు, కేక్ డెకరేషన్, కొవ్వొత్తులు, పేపర్, వ్యర్థ పదార్థాలు లాంటి వస్తువుల మాధ్యమంగా కళాత్మక కళాఖండాల అద్భుతాలు ఆవిష్కరించబడతాయి. అధిక హస్తకళల ఉత్పత్తుల ఎగుమతులు కలిగిన దేశాల జాబితాలో భారతం కూడా ఉండడం ముదావహం. 2019-20 ఏడాది హస్తకళల ఎగుమతులు 3.35 శాతం తగ్గాయి. గత సంవత్సరం 26,213 కోట్ల రూపాయల విలువైన హస్తకళల వ్యాపారం జరుగగా, రూ: 13,412 కోట్ల ఎగుమతులు అయ్యాయి. కోవిడ్-19 కల్లోలాన్ని అధిగమించి 2020-21లో రూ: 24,000 కోట్ల వ్యాపారం జరిగిందని అంచనా. 2021-22లో 25.7 శాతం వృద్ధితో 4.35 బిలియన్ డాలర్లు, 2022-23లో రూ: 30,019 కోట్ల హస్తకళల ఉత్పత్తుల ఎగుమతులు జరిగాయి.

### విదేశీ గిరాకీ:

ప్రపంచ హస్తకళల వ్యాపారంలో ఇండియా 1.2 శాతం మాత్రమే ఉండడం విచారకరం. మన దేశ కర్ర, ఎంబ్రాయిడరీ, చేనేత, ఇమిటేషన్ ఆభరణాలు, లోహ కళాఖండాలకు అమెరికా, యుకె, యూఏఈ, జర్మనీ, కెనడా, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, నెదర్లాండ్ లాంటి పలు దేశాల్లో మంచి ఆదరణ ఉండటం హర్షదాయకం. దేశ విభిన్న సంస్కృతులు, భిన్నత్వంలో ఏకత్వం, జీవన వైవిధ్యం నెలవుగా ఉన్నందున భారతీయ హస్తకళల్లో అద్వితీయ విలక్షణత కనిపిస్తుంది. దేశీయ మార్కెట్‌లో తీవ్రమైన పోటీ, డిమాండ్-సప్లై వ్యత్యాసం, నాణ్యతలో విదేశీ వస్తువులతో పోటీ, ఈ-ప్రభంజనాన్ని తట్టుకోలేక పోవడం, విదేశీ ఆధునిక సాంకేతికను సత్వరమే అందిపుచ్చుకోలేక పోవడం లాంటి సమస్యలు మన హస్తకళల రంగాన్ని వెంటాడుతున్నాయి. విదేశీ యంత్ర ఉత్పత్తుల కన్న భారత హస్తకళలకు మంచి గిరాకీ ఉండడం కొంత ఉపశమనాన్ని కలిగిస్తున్నది. బ్రాండ్ ఇమేజింగ్ కలిపించడం, క్రాఫ్ట్ ఫెస్టివల్స్/రోడ్డు షోల నిర్వహణ, పబ్లిసిటీ, ఆకర్షణీయ ప్యాకేజింగ్, ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థల సమన్వయం, ఆధునిక సాంకేతిక శిక్షణ ఇవ్వడం, సృజనను ప్రోత్సహించడం, ప్రధాన కూడళ్లలో దుకాణాలు తెరవడం లాంటి చర్యలు హస్తకళల కళాకారుల కళ్ళల్లో ఆనందాన్ని నింపుతాయి.

### ఒక జిల్లా, ఒక ఉత్పత్తి, ఒక ఎగుమతి కేంద్రం:

ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా గ్రామీణ కళలకు ఊతం ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వ టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ రూపొందించిన "వన్ డిస్ట్రిక్ వన్ ప్రాడక్ట్"తో పాటు "జిల్లాను ఎక్స్‌పోర్ట్ హబ్"గా మార్చే పథకాల ద్వారా ప్రతి జిల్లాలోని తమవైన స్థానిక ఉత్పత్తులను తయారు చేయడం, ఉద్యోగ ఉపాధులు కల్పించడం, ఆర్థిక-సామాజిక-సంస్కృతిక చైతన్యం తీసుకురావడం లాంటి లక్ష్యాలను అధిగమించనున్నాయి. పర్యావరణ హిత ఉత్పత్తులను తయారు చేయడం, వ్యర్థాలు లేకుండా చూడడం, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం, విదేశీ ఉత్పత్తుల ఖరీదును తట్టుకోవడం, ఉత్పత్తిదారులకు ఆర్థిక చేయూత ఇవ్వడం, ముడి సరుకులను అందించడం లాంటి సమస్యల నడుమ మన హస్తకళల పోషకులను ఆదుకోవలసి ఉంది. ఈ పోటీ ప్రపంచ మార్కెట్లో భారతీయులు మనవైన సుందరమైన హస్తకళల ఉత్పత్తులను ఆదరిస్తూ, కళాకారులు/శ్రామికవర్గాల ఇంట్లో నవ్వుల పువ్వులు వికసించేలా చూద్దాం. హస్తకళల అందాలను ఆశీర్వదిద్దాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

# అత్యంత శక్తిమంతమైన మహిళగా నిర్మలా సీతారామన్..

## ఫోర్బ్స్ జాబితాలో వరుసగా ఐదోసారి చోటు

న్యూఢిల్లీ, డిసెంబర్ 6: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మరోసారి అరుదైన గౌరవం దక్కించుకున్నారు. ఫోర్బ్స్ విడుదల చేసిన ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన 100 మంది మహిళల జాబితాలో చోటు సాధించారు. దేశంలో మొత్తం నలుగురికి ఈ జాబితాలో చోటు దక్కగా.. అందులో నిర్మలమ్మ తొలి స్థానంలో నిలిచారు. ఇక వరుసగా ఐదో సంవత్సరం ఈ జాబితాలో ఆమె చోటు దక్కించుకోవడం విశేషం. శక్తిమంతమైన మహిళల జాబితాలో నిర్మలా సీతారామన్ తొలిసారి 2019లో చోటు దక్కించుకున్నారు. ఆ ఏడాది ఆమెకు 34వ ర్యాంక్ దక్కింది. 2020లో 41వ స్థానం, 2021లో 37వ స్థానం సాధించిన ఆమె 2022లో 36వ స్థానంలో నిలిచారు. ఇప్పుడు 32వ స్థానంలో ఐదోసారి చోటు దక్కించుకోవడం విశేషం. ఇక ఈ జాబితాలో హెచ్‌సీఎల్ కార్పొరేషన్ సీఈవో రోష్నీ నడార్ మల్హోత్రా 60వ స్థానంలో నిలిచారు. స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్‌పర్సన్ సోమా మొండల్ 70వ స్థానంలో, బయోకాన్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందార్ షా 76 స్థానం దక్కించుకున్నారు. ఈ జాబితాలో యూరోపియన్ కమిషన్ చీఫ్ ఉర్సులా వాన్ డెర్ లేయన్ ఫోర్బ్స్ శక్తిమంతమైన మహిళల జాబితాలో మొదటి స్థానంలో నిలిచారు. యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ బాస్ క్రిస్టీన్ లగార్డ్, అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ వరుసగా రెండు, మూడు స్థానాల్లో ఉన్నారు.

# రాఘవేంద్ర స్వామి వారిని దర్శించుకున్న గద్వాల ఎమ్మెల్యే దంపతులు

గద్వాల ప్రతినిధి, డిసెంబర్ 6 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీశ్రీశ్రీ మంత్రాలయ గురు రాఘవేంద్ర స్వామి వారిని గద్వాల ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి కృష్ణమోహన్ రెడ్డి దర్శించుకున్నారు. శ్రీశ్రీశ్రీ మంత్రాలయ గురు రాఘవేంద్ర స్వామి స్వామి వారి ఆశీస్సులను పొంది ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం స్వామివారి పల్లకి సేవలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట ఎంపీటీసీ గోపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మిచౌంగ్ తుపాను కారణంగా ప్రాణనష్టం జరిగినందుకు సంతాపాన్ని తెలిపిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 6:మిచౌంగ్ తుపాను కారణం గా, ప్రత్యేకించి తమిళ నాడు, ఆంధ్ర ప్రదేశ్ మరియు పుదుచ్చేరి లలో జరిగిన ప్రాణ నష్టం పట్ల తీవ్ర దుఃఖాన్ని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ వ్యక్తం చేశారు.

ఈ తుపాను లో గాయపడ్డ వ్యక్తుల కోసం మరియు బాధితులు అయిన వ్యక్తుల క్షేమాన్ని కోరుతూ కూడాను దైవాన్ని శ్రీ నరేంద్ర మోదీ ప్రార్థించారు; బాధితులు అయిన వ్యక్తుల కు సహాయాన్ని అందించడం కోసం అధికారులు అలుపెరుగక క్షేత్ర స్థాయి లో పాటుపడుతున్నారు,

మరి అధికారులు స్థితి సామాన్యం అయ్యే వరకు కూడాను వారి కార్యాలను కొనసాగిస్తారు అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు.

"మిచౌంగ్ తుపాను కారణం గా, విశేషించి తమిళ నాడు లో, ఆంధ్ర ప్రదేశ్ లో మరియు పుదుచ్చేరి లో తమ ప్రియజనుల ను కోల్పోయిన కుటుంబాల కు కలిగిన శోకం లో నేను సైతం పాలుపంచుకొంటున్నాను. ఈ తుపాను లో గాయపడిన వ్యక్తుల కు మరియు ప్రభావిత వ్యక్తుల కు శ్రేయం కలగాలి అని ఆ ఈశ్వరుడిని ప్రార్థిస్తున్నాను

. బాధితులైన వ్యక్తుల కు సహాయాన్ని అందించడం కోసం అధికారులు క్షేత్ర స్థాయి లో అలుపెరుగక పాటు పడుతున్నారు, స్థితి పూర్తి గా సామాన్యం గా మారే వరకు వారు వారి యొక్క కార్యాల ను కొనసాగిస్తారు." అని తెలిపారు.

# ప్రజల ఆస్తులకు భద్రత లేని ఏపీ భూ హక్కుల చట్టం రద్దు చేయాలి



అమరావతి, డిసెంబర్ 6:రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన ప్రజల ఆస్తులకు భద్రత లేని ఏపీ భూహక్కు చట్టం 27/ 2023లో రద్దు చేయాలని చేయాలని కర్నూలులో న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు.

అంతకుముందు కరపత్రాలు రైతులకు పంచుతూ ర్యాలీ నిర్వహించారు.

అనంతరం ర్యాలీలో పాల్గొన్న న్యాయవాదులను ఉద్దేశించి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ? రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో ప్రజల ఆస్తులకు భద్రత లేని భూ హక్కుల చట్టం తీసుకొచ్చి ల్యాండ్ టైటిలింగ్ యాక్టు అనే పేరుతో న్యాయస్థానం సివిల్ కోర్టు పరిధి కేసులన్నింటినీ ట్రిబ్యునల్ పేరు మీద జిల్లా స్థాయిలో ట్రిబ్యునల్ ఏర్పాటు చేసి, సివిల్ కేసులన్నీ ట్రిబ్యునల్ లో వేసుకొని కేసు వేసిన వ్యక్తికి అభ్యంతరాలు ఉంటే హైకోర్టుకి ఆపిల్ పోయే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టం తీసుకురావడం జరిగిందన్నారు.

ఈ చట్టం వలన సామాన్యమైన మానవునికి చాలా నష్టం జరుగుతుందని, తక్షణమే ఈ చట్టం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రద్దు చేయని పక్షంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ రకాల ఉద్యమాలు చేస్తామని తెలిపారు.

# 8 న డెహ్రాడూన్ ను సందర్శించనున్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 6:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2023 డిసెంబరు 8 వ తేదీ న ఉత్తరాఖండ్ లోని డెహ్రాడూన్ ను సందర్శించనున్నారు. 'ఉత్తరాఖండ్ గ్లోబల్ ఇన్‌వెస్టర్స్ సమిట్ 2023' ను ఆయన ఉదయం సుమారు 10:30 గంటల వేళ కు డెహ్రాడూన్ లోని ఫారెస్ట్ రిసర్చ్ ఇన్‌స్టిట్యూట్ లో ప్రారంభిస్తారు. ఈ సందర్భం లో జన సమూహాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగించనున్నారు.

ఉత్తరాఖండ్ ను ఒక క్రొత్త పెట్టుబడి గమ్యస్థానం గా తీర్చిదిద్దే దిశ లో 'ఉత్తరాఖండ్ గ్లోబల్ ఇన్‌వెస్టర్స్ సమిట్ 2023' ఒక ముందడుగు గా ఉండబోతోంది. "శాంతి నుండి సమృద్ధి" అనే ఇతివృత్తం తో శిఖర సమ్మేళనం 2023 డిసెంబరు 8 వ మరియు 9 వ తేదీల లో రెండు రోజుల పాటు జరుగుతుంది.

ప్రపంచం లో వివిధ ప్రాంతాల నుండి వేల కొద్దీ పెట్టుబడిదారులు మరియు ప్రతినిధులు ఈ శిఖర సమ్మేళనాని కి హాజరు కానున్నారు. కేంద్ర మంత్రులు, వేరు వేరు దేశాల కు చెందిన రాయబారుల తో పాటు ప్రముఖ పారిశ్రామికవేత్త లు తదితరులు కూడా ఈ కార్యక్రమం లో పాలుపంచుకొంటారు.

# ఆరు గ్యారెంటీల రేవంత్ రెడ్డి అమలుపై తొలి సంతకం



హైదరాబాద్ డిసెంబర్ (ఎక్స్ ప్రెస్ న్యూ స్): సీఎం రేవంత్ రెడ్డి గురువారం మధ్యాహ్నం 1:4 గంటలకు ఎల్బీ స్టేడియంలో ప్రమాణం చేస్తారు. ఈ కార్యక్రమం అయిన వెంటనే ప్రమాణ స్వీకార సభలో ముందుగా 6 గ్యారెంటీల అమలుపై తొలి సంతకం చేయనున్నారు.

ఈ 6 గ్యారెంటీలు ఎప్పటి నుంచి అమలు కానున్నాయో సభా వేదికపై ఆయన ప్రకటించనున్నారు. కాగా ప్రస్తుతం రేవంత్ రెడ్డి ఢిల్లీలో బిజీ బిజీగా గడుపుతున్నారు. తన ప్రమాణస్వీకార కార్యక్రమానికి పలువురు ముఖ్య నేతలను ఆహ్వానిస్తున్నారు. అక్కడ పనులు పూర్తి చేసుకుని ఇవాళ సాయంత్రం హైదరాబాద్‌కు వస్తారు.

గురువారం మధ్యాహ్నం 1:4 గంటలకు ఎల్బీ స్టేడియంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రమాణం చేస్తారు. ఆ కార్యక్రమానికి హాజరుకావాలని ఏఐసీసీ నేతలకు, ఇతర రాష్ట్రాల నేతలకు రేవంత్ రెడ్డి ఆహ్వానం పలికారు. క

ాంగ్రెస్ అగ్రనేతలు మల్లిఖార్జున ఖర్గే, సోనియా, రాహుల్, ప్రియాంక, ఏఐసీసీ నేతలను ఆహ్వానించారు. అలాగే కర్ణాటక సీఎం సిద్దిరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, ఆ రాష్ట్ర మంత్రులను కూడా ఆహ్వానించారు. రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లట్, ఛత్తీసగఢ్ మాజీ సీఎం భూపేష్ బఘేల్, మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చౌహన్, గతంలో ఇంచార్జిలుగా పనిచేసిన దిగ్విజయ్ సింగ్, వీరప్పమొయిలీ, కుంతియా, వాయిలార్ రవి, మాణిక్కం ఠాగూర్, మరికొందరు ముఖ్యులను రేవంత్ రెడ్డి ఆహ్వానించారు.తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన చిదంబరం, మీరాకుమారి, సుశీల్ కుమార్ షిండే, కురియన్, మరికొందరు నేతలను రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. తెలంగాణ అమరుల కుటుంబాలను కూడా పిలిచారు. కోదండరామ్, గాదె ఇన్నయ్య, హరగోపాల్, కంచ ఐలయ్యలతోపాటు మరికొందరు ఉద్యమ కారులు, రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల అధినేతలను ఆహ్వానించారు. మాజీ సీఎం కేసీఆర్‌కు కూడా ఆహ్వానం పంపనున్నారు. తమిళనాడు సీఎం స్టాలిన్, ఏపీ సీఎం జగన్ తోపాటు మాజీ సీఎం చంద్రబాబు, సినీ నటులను పిలిచారు. హైకోర్టు చీఫ్ జస్టిస్‌తో పాటు వివిధ కుల సంఘాల నేతలు, మేధావులను రేవంత్ రెడ్డి ఆహ్వానించారు.

# చంద్రబాబుతో పవన్ కల్యాణ్.. భేటీ

అమరావతి, డిసెంబర్ 6:మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. చంద్రబాబును ఆయన నివాసంలో జనసేన అధినేత పవన్ కలిశారు. ఈ భేటీలో తాజా రాజకీయ పరిణామాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది.

తరుచూ సమావేశమై పొత్తు ప్రక్రియను వేగవంతం చేయాలని గత భేటీలో నిర్ణయించిన ఇరువురు నేతలు ఏపీలోని ప్రస్తుత రాజకీయ పరిణామాలపై చర్చించారు.



చినుకు కల్చరల్ సొసైటీ టి. పి .ఎస్ .కే. హాల్, సుందర విజ్ఞాన కేంద్రం,బాగ్ లింగంపల్లి, హైదరాబాద్‌లో డిసెంబర్ 5న నిర్వహించిన బాలోత్సవ్- 2023 సభలో "మూఢనమ్మకాలు"పాట ని ఉత్తమ బహుమతికి ప్రముఖ రచయిత్రి శ్రీమతి యలమర్తి అనురాధగారికి ఉత్తమ గీత రచయిత్రిగా సన్మానిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీ ఏనుగు నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ పి.ఎన్.మూర్తి గారు, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీమతి పి. విశాలాక్షి ,నోరి రఘురాం మూర్తి గారు మల సాహితీ సమితి అధ్యక్షులు శ్రీ జల్దీ విద్యాధరరావు గారు, సి .సి ఎస్ ఉపాధ్యక్షులు శ్రీరామ్ దత్తి గారు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కేసీ వేణుగోపాలతో రేవంత్ రెడ్డి భేటీ

న్యూఢిల్లీ డిసెంబర్ (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతలను కలుస్తూ బిజీ బిజీగా ఉన్నారు. గురువారం ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారానికి అందరినీ పేరు పేరున ఆహ్వానిస్తున్నారు.

అందులో భాగంగా బుధవారం ఉదయం ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కేసీ వేణుగోపాలతో భేటీ అయ్యారు. ఆయను మర్యాదపూర్వకంగా రేవంత్ రెడ్డి కలిసారు.కేసీ వేణుగోపాల్‌తో భేటీ ముగిసిన అనంతరం రేవంత్ రెడ్డి ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలవడానికి వెళ్లారు. అనంతరం సోనియాగాంధీతో భేటి కానున్నారు. తన ప్రమాణ స్వీకారానికి రావలసిందిగా అధిష్టానం పెద్దలకు రేవంత్ రెడ్డి ఆహ్వానం పలుకుతున్నారు.

తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి పేరును కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించిన తరువాత తొలిసారి ఆయన మంగళవారం రాత్రి ఢిల్లీకి వచ్చారు. ఏఐసీసీ పరిశీలకులు, కర్నాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, రాష్ట్ర మాజీ ఇంచార్జ మాణికం ఠాకూర్‌లతో సుదీర్ఘ మంతనాలు జరిపారు.పార్టీ పెద్దలు సోనియాగాంధీ, మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసి వేణుగోపాల్ తదితరులను రేవంత్ రెడ్డి కలవనున్నారు. పార్టీ పెద్దలందరినీ తన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆహ్వానించనున్నారు. అక్కడ పనులు పూర్తి చేసుకుని మధ్యాహ్నం తర్వాత హైదరాబాద్‌కు బయలుదేరి వస్తారు.

ఆత్మీయ ఆహ్వానము

ఆంధ్ర సారస్వత పరిషత్ మరియు చైతన్య విద్యా సంస్థల
సంయుక్త ఆధ్వర్యంలో
శ్రీ రాజరాజ నరేంద్రులవారి పట్టాభిషేక సహస్రాబ్ది ఉత్సవాల నీరాజనంగా
పవిత్ర గోదావరి నదీ తీరాన, రాజమహేంద్రవరంలో రాజరాజ నరేంద్రుని వేదికపై అత్యంత వైభవంగా
2వ అంతర్జాతీయ తెలుగు మహాసభలు 2024
ఆంధ్రమేవ జయతే !

సమయం: 2024, జనవరి 5,6,7
శుక్ర, శని, ఆదివారాలలో, ఉదయం: 8.30 గంటల నుండి

వేదిక: గోదావరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజి (గైట్)
కళాశాల ప్రాంగణం, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి, ఆంధ్రప్రదేశ్

డా. గజల్ శ్రీనివాస్ (డి.లిట్)
గజల్ మాస్ట్రో
అధ్యక్షులు, ఆంధ్ర సారస్వత పరిషత్

శ్రీ కె.వి.వి.సత్యనారాయణ రాజు (చైతన్యరాజు)
వ్యవస్థాపక అధ్యక్షులు, చైతన్య విద్యాసంస్థలు
మాజీ శాసనమండలి సభ్యులు, ప్రభుత్వ విప్

ప్రధాన కార్యదర్శి : శ్రీ చక్రావధానుల రెడ్డప్ప ధవేజి 9703115588
ముఖ్య సమన్వయకర్త: శ్రీ కేశిరాజు రామప్రసాద్ 9000734466
సంచాలకులు - కవిసమ్మేళనం: డా. ఎస్.ఆర్.ఎస్.కొల్లూరి 9247272066
సంచాలకులు - కథా పఠనం: కొత్తగూడెం రాజేష్ 9989723989

# టోర్నడో బీభత్సం - మైచాంగ్ తుది విన్యాసం

-ఆంధ్రప్రదేశ్‌లో కలవరం..
-గాలిలో ఆటోలు.. లారీలు గిరగిర..
-ఉభయగోదారి జిల్లాలకు అమెరికా అనుభవం
-భయంతో పరుగులు తీసిన జనం
-గాల్లోకి లేచిన ఆటోలు.. దారికడ్డం తిరిగిన లారీలు
-విరిచుకుపడ్డ పెద్ద పెద్ద వృక్షాలు
-కొట్టుకుపోయిన ఇంటి రేకులు, పైకప్పు
-ఇంటికప్పు కూలి బుట్టాయగూడెంలో ఇద్దరు మృతి

అమరావతి, డిసెంబర్ 6: ఆంధ్రప్రదేశ్‌లో మైచాంగ్ బీభత్సం సృష్టించింది. అమెరికా తరహాలో టోర్నాండోల అనుభవాన్ని ఏపీ ప్రజలు చూశారు. ఇది చూసిన జనం భయంతో పరుగులు పెట్టేశారు. అకస్మాత్తుగా భీకర సుడిగాలి జనం గుండెల్లో కలవరం సృష్టించింది. ఉభయ గోదావరి జిల్లాల్లో ఈ సుడిగాలి వికటట్ట హాసంతో కరాళ నృత్యం చేసింది. కోనసీమ జిల్లాలోని గండేపల్లి మండలం మల్లేపల్లి శివారు జాతీయ రహదారి పక్కన పెట్రోల్ బంకు ఎదురుగా ఈ సుడిగాలి ఎగిసింది. కొద్దిదూరం దూసుకెళ్లిన సుడిగాలి, స్థానికుల గుండెల్ని కుదిపేసింది. సుడిగాలి తీవ్రతకు రహదారిపై ఆటోలు గాలిలో ఎగిరి కొట్టుకుపోయాయి.

బంకు నుంచి పారిపోయిన జనం.. కొట్టుకుపోయిన వాహనాలు

సుడిగాలి తమ వైపు వస్తోందని పెట్రోల్ బంకులోని ఉద్యోగులు పరుగులు తీశారు. ఇక అన్నవరం రైల్వే గేటు వద్ద సమీపంలోను సుడిగాలి బీభత్సం సృష్టించింది. సుడిగాలి దాటికి రైల్వే గేటు సమీపంలో ఆగిన వాహనాలు చెల్లా చెదురుగా ఎగిరిపడ్డాయి. సుడిగాలి దాటికి ఓ ఆటోతో పాటుగా, టాటాఏస్ వాహనం ఎగిరిపడ్డాయి. దీంతో ఆటోలోని ఇద్దరు గాయపడ్డారు. మరో ప్రాంతంలో విద్యుత్తు తీగలు తెగి రోడ్డుపై చెల్లాచెదురుగా పడ్డాయి. భారీ వృక్షాలు నేల కూలాయి. రైల్వే గేట్ పక్కనే ఓ ఇంటి రేకులు సైతం సుడిగాలిలో కొట్టుకుపోయాయి. ఆ తర్వాత పంపా రిజర్వాయర్ వైపు కదలడంతో రిజర్వాయర్లోని నీరుటోర్నడోతోపాటు పైకివెళ్లింది.

## రాజమహేంద్రవరంలో భయానకం..

జిల్లా కేంద్రం రాజమహేంద్రవరంలో సుడిగుండం భయానక వాతావరణాన్ని సృష్టించింది.. వై-జంక్షన్, వీ ఎల్ పురం, మోరంపూడి, హుకుంపేట, ప్రకాశంనగర్, దానవాయిపేట, ఆర్ట్స్ కళాశాల పరిసరాలు, వై.జంక్షన్ తదితర చుట్టుపక్కల ప్రాంతాల్లో టోర్నడోలు కలవరం సృష్టించాయి. భారీ సుడిగాలితో ఇళ్లు , దుకాణాలపై పైరేకులు గాల్లోకి ఎగిరి కిందపడ్డాయి. గాలి వేగానికి దుకాణాల్లో వస్తువులు బయటకు ఎగిరిపడ్డాయి. గోదావరి నదిలో సముద్ర అలలు మాదిరి ఎగిసిపడ్డాయి. జనం ప్రాణభయంతో సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీశారు. వీరభద్రపురంలో కంటిపూడి రామారావు మున్సిపల్ పాఠశాలలో నాడు-నేడు పనుల్లో భాగంగా రెండవ అంతస్తు పైన వేసిన రేకుల షెడ్డు కింద పడింది.

వాయువేగం.. సుడులు సుడులుగా గాలి..

పశ్చిమ గోదావరి జిల్లా వీరవాసరంలో. జాతీయ రహదారి 165 కు సమీపంలో వరి పొలాలలో ప్రాంరంభమైన సుడిగుండంవాయువేగంతో సుడులు తిరుగుతూ సుమారు రెండున్నర కిలోమీటర్లు బీభత్సం సృష్టించింది. వీరవాసరం, వడ్డిగూడెం, తోలేరు గ్రామాలలో భీభత్సం సృష్టించింది. ఈ టోర్నడో దెబ్బకు భారీ చెట్లు, చెరువుల లోని నీరు, మూడు ట్రాక్టర్లు, వరి కోత మిషన్, లారీ పైకిఎగిరి పడ్డాయి. జాతీయ రహదారి పక్కనే ఉన్న ఒక కక్కా- ముక్కా రెస్టారెంట్, ఒక రైస్ మిల్లు ధ్వంసమయ్యాయి. కొత్తగా ఏర్పాటు చేసిన కక్కా- ముక్కా రెస్టారెంట్ పైన రేకులు ఫర్నీచర్, వంట సామాగ్రి ధ్వంసం అయ్యాయి. వందలాది చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. సుడిగాలి బీభత్యానికి వీరవాసరం మండలం తోలేరులో తాటాకిళ్లు కూలడంతో ఇద్దరు చిన్నారులకు గాయాలయ్యాయి.వారిని భీమవరం లో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. చెరువు గట్టున ఏర్పాటు చేసిన విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ ఎగిరి చెరువులో పడింది

బుట్టాయ గూడెంలో విషాదం ?

ఇంటి కప్పు కూలి ఇద్దరి మృతి

ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండలం, రాజానగరంలో విషాదం నెలకొంది.మంట వేసుకొని చలికాగుతుండగా.. గురువారం రాత్రి గాలి వానకు పాక ఒక్కసారిగా కుప్పకూలింది. ఆ సమయంలో పాకలో ఉన్న వెట్టి గంగ రాజు, జోడీ రాముడుమృతి చెందారు. దీంతో ఆ గ్రామంలో విషాదం అలుముకుంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని కేసుదర్యాప్తు చేపట్టారు.

ఏలూరు జిల్లా: బుట్టాయగూడెం మండలం, రాజానగరంలో విషాదం నెలకొంది. రాత్రి పాకలలో చలి మంట వేసుకొని ఉండగా గాలి వానకి పాక ఒక్కసారిగా కుప్పకూలింది. ఆ సమయంలో పాకలో ఉన్న వెట్టి గంగ రాజు, జోడీ రాముడు అనే ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు.

ఏలూరు జిల్లా: బుట్టాయగూడెం మండలం, రాజానగరంలో విషాదం నెలకొంది. రాత్రి పాకలలో చలి మంట వేసుకొని ఉండగా గాలి వానకు పాక ఒక్కసారిగా కుప్పకూలింది. ఆ సమయంలో పాకలో ఉన్న వెట్టి గంగ రాజు, జోడీ రాముడు అనే ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. దీంతో ఆ గ్రామంలో విషాదం అలుముకుంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా మైచౌంగ్ తుపాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం, కొంగవారిగూడెం వద్ద ఎర్రకాల్వ జలాశయానికి రికార్డ్ స్థాయిలో వరద నీరు పెరుగుతోంది. రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటిమట్టం 83.50 మీటర్లు కాగా.. ప్రస్తుతం 82.68 మీటర్లకు నీటిమట్టం చేరుకుంది.

# జాతీయ శక్తిని బలోపేతంపై కన్నీటి పర్యంతమయిన కిమ్ జోంగ్..

-తల్లులంతా ఎక్కువ మంది పిల్లల్ని కనాలని విజ్ఞప్తి
-భావోద్వేగానికి గురయిన మహిళలు

ఉత్తర కొరియా డిసెంబర్ 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్): గత కొన్ని సంవత్సరాల నుంచి ఉత్తర కొరియాలో జననాల రేటు గణనీయంగా క్షీణిస్తూ వస్తుండటంతో.. ఇటీవల ఆ దేశ రాజధాని ప్యాంగ్యాంగ్‌లో తల్లుల కోసం ప్రత్యేకంగా ఓ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కిమ్ మాట్లాడుతూ.. "జననాల రేటు క్షీణతను నిరోధించడంతో పాటు పిల్లలకు సరైన సంరక్షణ అందించడం మన బాధ్యత. వారికి మంచి విద్యను కూడా అందించాలి. ఇందుకోసం మా ప్రభుత్వం దేశంలోని ప్రతి తల్లితో కలిసి పని చేయాలని కోరుకుంటోంది" అని తెలిపాడు. అలాగే.. జాతీయ శక్తిని బలోపేతం చేసేందుకు తల్లులంతా ఎక్కువ మంది పిల్లల్ని కనాలని ఆయన విజ్ఞప్తి చేశాడు. ఈ క్రమంలోనే ఆయన కన్నీటిపర్యంతమయ్యాడు. అతని ప్రసంగం విన్న మహిళలు సైతం భావోద్వేగానికి గురయ్యారు. ప్రస్తుతం కిమ్ జోంగ్ తన కన్నీళ్లు తుడుచుకుంటున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇదిలావుండగా.. ఇటీవలి దశాబ్దాల్లో ఉత్తర కొరియా జననాల రేటు గణనీయంగా తగ్గిందని యునైటెడ్ నేషన్స్ గణాంకాలు చెబుతున్నాయి. 2023 నాటికి ఆ దేశంలో ఒక తల్లికి సగటు పిల్లల సంఖ్య 1.8 శాతంగా ఉన్నట్టు తేలింది. అంటే.. అక్కడి మహిళలు ఒకరు లేదా ఇద్దరు పిల్లల్ని మాత్రమే కంటున్నారు. 1970-1980లలో ఉత్తర కొరియా యుద్ధం తర్వాత జనాభా పెరుగుదలను తగ్గించేందుకు గాను ఆ దేశ ప్రభుత్వం జనన నియంత్రణ కార్యక్రమాలను అమలు చేసింది. అయితే.. 1990ల మధ్యలో ఉత్తర కొరియాలో తీవ్ర కరువు వచ్చింది. వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాల కారణంగా తీవ్ర ఆహార సంక్షోభం నెలకొంది. దాంతో.. లక్షలాది మంది చనిపోయారు. ఈ సంక్షోభం ఇప్పటికీ కొనసాగుతుండటంతో.. మరణాల రేటు పెరుగుతూనే ఉంది. ఈ నేపథ్యంలోనే ఎక్కువ మంది పిల్లల్ని కనాలని కిమ్ జోంగ్ కోరారు. ఉత్తర కొరియా జనన రేటును పెంచేందుకు గాను అక్కడి ప్రభుత్వం రకరకాల చర్యలు తీసుకుంటోంది. ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలున్న తల్లిదండ్రులకు వివిధ ప్రయోజనాలను అందిస్తోంది. పిల్లలకు వసతి, రాష్ట్రం నుండి సబ్సిడీ, ఉచిత ఆహారం, మందులు, గృహోపకరణాలు, విద్యా సౌకర్యాలు వంటి ఉన్నాయి. వీటితో పాటు మరిన్ని పథకాల్ని కూడా ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. 2021 డేటా ప్రకారం, ఉత్తర కొరియా జనాభా 26 మిలియన్లు. అయితే.. 2034 నాటికి ఉత్తర కొరియా జనాభా మరింత తగ్గుతుందని, 2070 నాటికి ఉత్తర కొరియా జనాభా 23.7 మిలియన్లకు తగ్గుతుందని ఓ నివేదిక అంచనా వేసింది.

# వివిధ వాతావరణ విపత్తు ఘటనల గురించి ప్రభావ ఆధారిత ముందస్తు హెచ్చరిక

న్యూఢిల్లీ, డిసెంబర్ 6: వివిధ వాతావరణ విపత్తు ఘటనల గురించి ప్రభావ ఆధారిత ముందస్తు హెచ్చరిక సేవలలో భాగం, భారత వాతావరణ విభాగం (ఐఎండి) ప్రాణ హాని, గాయాలు, ఇతర ఆరోగ్య ప్రభావాలు, ఆస్తుల నష్టం, జీనోపాధి, సేవల నష్టం వంటివి కలిగించే వడగాడ్పులు సహా ప్రమాదకర పదమూడు వాతావరణ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తుగా సిద్ధమయ్యేందుకు భారత వాతావరణ ప్రమాదాలు, దుర్బలత అట్లాస్‌ను తయారు చేసింది. ఈ వెబ్ అట్లాస్ భౌగోళిక సమాచార వ్యవస్థ (జిఐఎస్) పరికరాలను ఉపయోగించి చూసేందుకు వీలుగా, ఐఎండి, పూణె వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు

ఈ అట్లాసు ఏడాది పొడవునా నెలలవారీగా ప్రమాదకర ఘటనలు, దుర్బలత ఎదుర్కొననున్న జిల్లాల మ్యాప్‌ను కేలండర్ రూపంలో అందిస్తుంది. ఈ విపత్తు మ్యాపులను వాతావరణ డాటా, జనగణన డాటా, గృహనిర్మాణ సాంద్రతను, భిన్న గణాంక, గణిత పద్ధతులను ఉపయోగించి వేసిన అంచనాల ఆధారంగా తయారు చేస్తారు. మరణాలు, ఇతర నష్టాలపరంగా ప్రాణనష్టం కలిగించే వాతావరణ విపత్కర సంఘటనలను సూచించడం కోసం ఐఎండి వార్షికంగా ప్రచురించే వార్షిక విపత్తు వాతావరణ నివేదికలలోని విపత్తుల ఆధారంగా వాతావరణ దుర్బలత మ్యాపులను తయారు చేస్తారు.

ఇటువంటి విపత్తులో వ్యవసాయ కూలీలు, తీరప్రాంతంలో నివసించేవారు, దారిద్ర్య రేఖకు దిగువన ఉండి, ఎక్కువగా బహిర్గత ప్రదేశాలలో పని చేసేవారే బాధితులు ఉన్నారు. ఈ పదమూడు వాతావరణ ప్రమాదాలలో పదకొండు ఘటనల కోసం సాధారణీకరించిన దుర్బలత్వ సూచిక ఆధారంగా వివిధ వర్గాల దుర్బలత్వ ప్రమాణాలలో ప్రమాదకర వాతావరణ ఘటనల వల్ల ప్రభావి తమైన ప్రజలు, జిల్లాల శాతాన్ని తయారు చేశారు. వడగాడ్పులు (ప్రవజీబి లిజీలవబ) కోసం తయారు చేసిన దుర్బలత్వ అట్లాస్ - 13% జిల్లాలను, 15% జనాభా ఒకమాదిరి నుంచి అత్యంతగా ప్రభావవితమయ్యే వారు 4% జిల్లాలు, 7%జనాభాగా ఉన్నారు. రాజస్థాన్ (15 జిల్లాలు), ఆంధ్రప్రదేశ్ (13 జిల్లాలు) వడగాడ్పుల తాకిడి ప్రభావాన్ని అత్యధికంగా ఎదుర్కొననున్నారు.

పర్యవేక్షణను మెరుగుపరిచి, ముందస్తు హెచ్చరికలు చేసేందుకు ఐఎండి చేపట్టిన వివిధ చర్యలు ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించేందుకు తోడ్పడ్డాయి. వేడిగాడ్పులు వంటివాటి గురించి ముందస్తుగా హెచ్చరికలు జారీ చేయడంతో పాటు, అటువంటి సందర్భాలలో తీసుకోవలసిన చర్యల గురించి సలహాలను జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ (ఎన్‌డిఎంఎ), స్థానిక ఆరోగ్య విభాగాల సమన్వయంతో ఐఎండి ఉష్ణ కార్యాచరణ ప్రణాళికలు (హెచ్‌ఏపి)ను ప్రారంభించింది. అత్యధిక ఉష్ణోగ్రతల కారణంగా ఉష్ణ పరిస్థితులు ఏర్పడే 23 రాష్ట్రాలలో ప్రస్తుతం హెచ్‌ఏపిలను అమలు చేస్తున్నారు. హీట్ వేవ్ బులిటెనన్‌ను ప్రతిరోజూ ఐఎస్‌టి 1600 గంటలకు జారీ చేస్తూ రానున్న ఐదు రోజులకు వాతావరణ సూచనలను, హెచ్చరికలను చేస్తారు. ఒక ప్రాంతంలో ఉండనున్న హీట్ వేవ్ ప్రభావాన్ని రంగుల కోడ్ (ఆకుపచ్చ, పసుపు, ఆరెంజ్, ఎరుపు)లో చూపడమే కాక, ఎన్‌డిఎంఎ మార్గదర్శకాల ప్రకారం నిర్దిష్ట ప్రభావాన్ని లిఖితపూర్వకంగా వర్ణిస్తారు. జిల్లా స్థాయిలోని వాతావరణ కేంద్రాలు/ ప్రాంతీయ వాతావరణ కేంద్రాలు బులిటెన్లు జారీ చేస్తాయి. ప్రస్తుతమున్న వార్తా పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, ఇమెయిల్ సేవలకు అదనంగా తన ముందస్తు సూచనలు, హెచ్చరిక సేవలను అందించేందుకు ఐఎండి వివిధ నూతన వేదికలను, వ్యూహాలను ప్రవేశపెట్టింది. ఐఎండి ప్రస్తుతం హీట్‌వేవ్ సమాచారాన్ని భాగస్వాములందరూ తేలికగా అర్థం చేసుకునేందుకు రోజువారీ, వారాంతపు వీడియో సందేశాల రూపంలో అందిస్తోంది. హెచ్చరిక సందేశాలు ఎక్కువమందిని చేరేలా చూసేందుకు యూట్యూబ్, ఫేస్‌బుక్, వాట్సాప్, ఎక్స్ (గతంలో ట్విట్టర్), ఇనస్టాగ్రామ్ తదితర సోషల్ మీడియా వేదికలకు ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తోంది. ఉష్ణపరిస్థితి హెచ్చరిక సేవలపై జిల్లాల వారీ, స్థానికీకరించిన సమాచారాన్ని అందించేందుకు అంకితమైన రాష్ట్ర వెబ్‌సైట్‌ను నిర్వహిస్తున్నారు. ఆరోగ్య రంగం తదితర రంగాల నిర్దిష్ట రంగాలకు ఉష్ణపరిస్థితులకు సంబంధించిన బులిటెనన్లను తయారు చేస్తున్నారు. ఆ రంగం రోగవాహక వ్యాధుల వ్యాప్తి చెందేందుకు సిద్ధం కావడం కోసం, ఉత్పాదకత నష్టాన్ని నివారించేందుకు అవసరమైన సహాయక చర్యల కోసం వ్యవసాయ రంగానికి సంబంధించిన బులిటెన్లను కూడా తయారు చేస్తున్నారు.

ఉష్ణ కార్యాచరణ ప్రణాళిక అమలు, దాని ప్రభావవంతమైన పర్యవేక్షణ అన్నవి ఆయా రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత. ఈ సమాచారాన్ని కేంద్ర ఎర్త్ సైన్సెస్ మంత్రి శ్రీ కిరణ్ రిజిజూ బుధవారం లోక్‌సభకు సమర్పించిన లిఖితపూర్వక జవాబు ద్వారా వెల్లడించారు.

# గుండెపోటు వచ్చినప్పుడు అందించాల్సిన తక్షణ వైద్య సౌకర్యం( సీపీఆర్) పై దేశవ్యాప్తంగా నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ నిర్వహిస్తున్న అవగాహన

న్యూఢిల్లీ, డిసెంబర్ 6: గుండెపోటుకు గురైన రోగికి తక్షణ చికిత్స అందించడం అత్యవసరం. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరికి సీపీఆర్ పై అవగాహన, తగిన శిక్షణ చాలా అవసరం ఉంది" అని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ అన్నారు. గుండెపోటు వచ్చినప్పుడు అందించాల్సిన తక్షణ వైద్య సౌకర్యం( సీపీఆర్) పై దేశవ్యాప్తంగా నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాన్ని డాక్టర్ మాండవీయ ఈరోజు ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో కేంద్ర కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రొఫెసర్ ఎస్.పి.సింగ్ బఘేల్ కేంద్ర కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ పాల్గొన్నారు.

ఈ రోజు దేశవ్యాప్తంగా జరిగిన ఈ ప్రచారంలో 20 లక్షల మందికి పైగా ప్రజలు పాల్గొన్నారు. ప్రారంభ కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రులు సీపీఆర్ నిర్వహించారు.

గుండెపోటు అంశంపై ప్రజలకు శిక్షణ అందించడానికి నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ చేపట్టిన కార్యక్రమం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. " గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అత్యంత అవసరం. దీనికోసం సమతుల్య ఆహారం, తగిన వ్యాయామం సమగ్ర విధానాన్ని ఆరోగ్య విధానాన్ని పాటించాలి. మనకు సమీపంలో గుండెపోటుకు గురైన వ్యక్తికి తక్షణ చికిత్స అందించడానికి సీపీఆర్ టెక్నిక్‌లో శిక్షణ పందాలి. సీపీఆర్ ప్రాణాలు రక్షించడానికి సహాయపడుతుంది" అని డాక్టర్ మాండవీయ అన్నారు.

నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ ప్రారంభించిన కార్యక్రమాన్ని ప్రశంసించిన డాక్టర్ మాండవీయ "ఇది చాలా ముఖ్యమైనది, కార్డియాక్ అరెస్ట్ బాధితుడికి అత్యవసరంగా సహాయం అందించాల్సి ఉంటుంది, తగిన జ్ఞానం, శిక్షణతో ప్రజల్లో అవగాహన పెరగడం చాలా ముఖ్యం. దీనివల్ల మరొకరికి ప్రాణాలు కాపాడగలుగుతాము." అని అన్నారు.జాతీయ స్థాయిలో నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ నిర్వహిస్తున్న కార్యక్రమాలు అవగాహన పెంపొందిస్తాయని మంత్రి అన్నారు. . దేశంలో మారుమూల ప్రాంతాలలో కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.

దేశంలోనే జాతీయ స్థాయిలో నిర్వహించిన తొలి సీపీఆర్ అవగాహన కార్యక్రమం ఇదే. ఈ కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థులు, నిపుణులు,పారామెడికల్ సిబ్బందితో సహా పాల్గొనేవారికి ఆన్‌లైన్ మాధ్యమం ద్వారా ఒకే సిట్టింగ్‌లో శిక్షణ ఇస్తారు. ప్రజలకు శిక్షణ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేసిన డాక్టర్ మాండవీయ "ఎవరైనా ఏ సమయంలోనైనా కార్డియాక్ అరెస్ట్‌కు గురయ్యే ప్రమాదం ఉంది. మెరుగైన జ్ఞానం సరైన శిక్షణ ద్వారా ఒక జీవితాన్ని రక్షించవచ్చు. ప్రతి ఒక్కరూ శిక్షణ పొందాలి'' అని మంత్రి అన్నారు.

సీపీఆర్ నిర్వహణ విధానాన్ని డాక్టర్లు వివరించారు. సందేహాలకు సమాధానమిచ్చారు. శిక్షణ పొందిన వారికి నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ సర్టిఫికెట్ జారీ చేసింది.

ఈ సదస్సులో ఎన్‌బీఈఎంఎస్ అధ్యక్షుడు డాక్టర్ అభిజాత్ షెథ్, ఎన్‌బీఈఎంఎస్ ఉపాధ్యక్షుడు డాక్టర్ నిఖిల్ టాండన్, ఎన్‌బీఈఎంఎస్ పాలకమండలి సభ్యుడు డాక్టర్ ఎస్ఎన్ బసు, సీనియర్ పాలకమండలి సభ్యుడు డాక్టర్ రాకేష్ శర్మ, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంఎల్ఏ ధన్ పాల్‌కు అభినందనలు తెలిపిన ప్రైవేట్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్




నిజామాబాద్ డిసెంబర్ 6(ఎక్స్ ప్రెస్ న్యూస్); నిజామాబాద్ పట్టణ నూతన శాసనసభ్యులు గా గెలుపొందిన ధన్ పాల్ సూర్యనారాయణను నిజామాబాద్ జిల్లా ప్రైవేట్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కలిసి శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు శ్రీమాన్ టి. కేశవ్ కుమార్ తో పాటు అష్ట. పద్మ,ఔ. లహరి,ం. స్నేహప్రియ,ః. హారిక,ఇ.సౌజన్య లు శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చాన్ని అందించి అభినందనలు తెలిపారు

# అమిత్ షా మార్గదర్శకత్వంలో, "సైబర్ సురక్షిత భారత్" నిర్మాణం హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ యొక్క ప్రధాన ప్రాధాన్యతలలో ఒకటి

న్యూఢిల్లీ, డిసెంబర్ 6:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో మరియు కేంద్ర హోం మంత్రి శ్రీ అమిత్ షా మార్గదర్శకత్వంలో, "సైబర్ సురక్షిత భారత్"ను నిర్మించడం అనేది హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ యొక్క ప్రధాన ప్రాధాన్యతలలో ఒకటి.కేంద్ర హోం మంత్రి శ్రీ అమిత్ షా మార్గదర్శకత్వంలో, సైబర్ నేరాలను అరికట్టడానికి మరియు సైబర్ ముప్పు అసాంఘిక శక్తుల నుండి ప్రజలను రక్షించడానికి హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ కట్టుబడి ఉంది. పౌరులు కూడా ఎన్‌సిఆర్‌పి అటువంటి మోసగాళ్లు ఉపయోగించే ఫోన్ నంబర్‌లు మరియు సోషల్ మీడియా హ్యాండిల్‌లను వెంటనే తెలియచేయాలని సూచించారు.

ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (ఐ 4 సి) అనేది దేశంలోని సైబర్ నేరాలను సమన్వయంతో మరియు సమగ్రంగా ఎదుర్కోవడానికి ఎం హెచ్ ఏ యొక్క చొరవ. ఐ 4 సి, ఎం హెచ్ ఏ , దాని సంబంధిత నేషనల్ సైబర్ క్రైమ్ థ్రెట్ అనలిటిక్స్ యూనిట్ ద్వారా గత వారం వ్యవస్థీకృత పెట్టుబడి/పని ఆధారిత - పార్ట్ టైమ్ జాబ్ మోసాలకు సంబంధించిన 100 వెబ్‌సైట్‌లను గుర్తించి, నిషేధించింది. ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్, 2000 ప్రకారం తన అధికారాన్ని అమలు చేస్తూ, ఈ వెబ్‌సైట్‌లను నిషేధించింది. పని ఆధారిత / వ్యవస్థీకృత అక్రమ పెట్టుబడి సంబంధిత ఆర్థిక నేరాలను సులభతరం చేసే ఈ వెబ్‌సైట్‌లను విదేశీయులు నిర్వహించడం నేర్చుకున్నారు మరియు వారు డిజిటల్ ప్రకటనలు, చాట్ మెసెంజర్‌లు మరియు మ్యూల్ / అద్దె ఖాతాలను ఉపయోగిస్తున్నారు. కార్డ్ నెట్‌వర్క్, క్రిప్టో కరెన్సీ, విదేశీ ఏ టీ ఎం ఉపసంహరణలు మరియు అంతర్జాతీయ ఫిన్‌టెక్ కంపెనీలను ఉపయోగించి పెద్ద ఎత్తున ఆర్థిక మోసాల నుండి వచ్చిన ఆదాయాన్ని భారతదేశం నుండి లాండరింగ్ చేసినట్లు కూడా తెలిసింది. దీనికి సంబంధించి, 1930 హెల్ప్‌లైన్ మరియు ఎన్ సీ ఆర్ పీ ద్వారా అనేక ఫిర్యాదులు అందాయి మరియు ఈ నేరాలు పౌరులకు గణనీయమైన ముప్పును కలిగిస్తున్నాయి మరియు డేటా భద్రత ఆందోళనలను కూడా కలిగిస్తున్నాయి.

ఈ మోసాలు, సాధారణంగా, క్రింది దశలను కలిగి ఉంటాయి:-

-.విదేశీ ప్రకటనకర్తల నుండి బహుళ భాషలలో "ఘర్ బైతే జాబ్", "ఘర్ బైథే కమై కైసే కరేన్" మొదలైన కీలక పదాలను ఉపయోగించి గూగుల్ మరియు మెటా వంటి ప్లాట్‌ఫామ్‌లలో డిజిటల్ లక్ష్య ప్రకటనలు ప్రారంభించబడ్డాయి. ఎక్కువగా రిటైర్డ్ ఉద్యోగులు, మహిళలు మరియు పార్ట్ టైమ్ ఉద్యోగాల కోసం చూస్తున్న నిరుద్యోగ యువత వీరి లక్ష్యాలు.

-ప్రకటనను క్లిక్ చేసిన తర్వాత, వాట్సాప్ / టెలిగ్రామ్‌ని ఉపయోగించే ఏజెంట్ సంభావ్య బాధితురాలితో సంభాషణను ప్రారంభిస్తాడు, అతను వీడియో లైక్‌లు మరియు సబ్‌స్క్రైబ్, మ్యాప్స్ రేటింగ్ మొదలైన కొన్ని పనులను చేయమని ఆమెను ఒప్పించాడు.

-టాస్క్ పూర్తయిన తర్వాత, బాధితుడికి మొదట్లో కొంత కమీషన్ ఇవ్వబడుతుంది మరియు ఇచ్చిన పనికి ఎక్కువ రాబడిని పొందడానికి మరింత పెట్టుబడి పెట్టమని అడుగుతారు.

-విశ్వాసం పొందిన తర్వాత, బాధితుడు పెద్ద మొత్తాన్ని డిపాజిట్ చేసినప్పుడు, డిపాజిట్లు స్తంభింపజేయబడతాయి మరియు తద్వారా బాధితుడు మోసగించబడతాడు.

-ఇంటర్నెట్ ద్వారా స్పాన్సర్ చేయబడిన ఏదైనా అధిక కమీషన్ చెల్లించే ఆన్‌లైన్ స్కీమ్‌లలో పెట్టుబడి పెట్టడానికి ముందు తగిన శ్రద్ధతో జాగరూకత పాటించండి.

-తెలియని వ్యక్తి మిమ్మల్ని వాట్సాప్ / టెలిగ్రామ్ ద్వారా సంప్రదిస్తే, ధృవీకరణ లేకుండా ఆర్థిక లావాదేవీలు చేయకండి.

# అంబేద్కర్‌కు బండి సంజయ్ నివాళి

హైదరాబాద్, డిసెంబర్ 6:రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కోర్టు చౌరస్తాలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపీ బండి సంజయ్ కుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన అనంతరం పార్లమెంటు సమావేశాలకు హాజరయ్యేందుకు ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, అంబేద్కర్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# డీజీపీ రేసులో పలువురు ఐపీఎస్‌ల పేర్లు

హైదరాబాద్ డిసెంబర్ 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: సీఎంగా రేవంత్ బాధ్యతలు చేపట్టాక అధికారుల మార్పులు, చేర్పులు జరగనున్నట్లు తెలుస్తోంది.ఇక తెలంగాణ డీజీపీ రేసులో పలువురు ఐపీఎస్‌ల పేర్లు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం తెలంగాణలో ఇంచార్జ్ డీజీపీగా రవి గుప్తా కొనసాగుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక కొత్త డీజీపీ నియామకాన్ని చేపట్టనున్నారు. ప్రస్తుతం డీజీపీ రేసులో రవి గుప్తా, జితేందర్, సీవీ ఆనంద్, రాజీవ్ రతన్ పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. వీరిలో ఎవరికొకరికి డీజీపీ పదవి కట్ట బెట్టే అవకాశం ఉన్నట్లు సమాచారం. అలాగే ఇంటెలిజెన్స్ చీఫ్‌ను కూడా మార్చే యోచనలో కాంగ్రెస్ సర్కార్ ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఇంటెలిజెన్స్ చీఫ్‌గా అనిల్ కుమార్ ఉన్నారు. గురువారం తెలంగాణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడనుంది.

# సిఎంగారు మాజీ సైనికుల గోడు పట్టించుకోండి

-సిఎం రేవంత్ రెడ్డికి మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు రంగయ్య గౌడ్ విజ్ఞప్తి



హైదరాబాద్ డిసెంబర్ 6 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణ రాష్ట్రం లో జీవిస్తున్న మాజీ సైనికులకు జవహర్ నగర్ లో కేటాయించిన సైనికుల భూములను, ఇండ్లస్థలాలను ఇపించాలని మాజీ సైనికుల సంఘం అద్యక్షులు అమ్మిక రంగయ్య గౌడ్ పార్లమెంట్ సభ్యులు,నూతన ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేసారు. గతం లో తమసంఘం ఆద్వర్యం లో రేవంత్ రెడ్డి ని కలిసినపుడు తమకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చిన విషయాని ఈ సందర్బంగా ఆయన గుర్తు చేసారు.

ప్రస్తుతం రాష్ట్రం లో50 వేలకు పైగా మాజీ సైనికులు తమ కుటుంబాల తో కలిసి జీవిస్తున్నామన్నారు. మాకు మన రాష్ట్రంలో ఎలాంటి పునరావాస సంక్షేమాలు అందడంలేదని పేర్కొన్నారు. ఇటీవల మాజీ సైనికుల సంఘం ఆద్వర్యంలో గత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కు కలువడానికి వెళితే నేను మిలిటరీ యూనిఫామ్ ఉన్నప్పటికీ మావిన్నపాన్ని పట్టించుకోక పోగా ,మిమ్మల్ని అరెస్ట్ చేసి గోషామహల్ కు తరలించారని రంగయ్య గౌడ్ ఆవేదన వ్యక్తం చేసారు. మాకు ప్రభుత్వం కేటాయించిన జవహర్ నగర్ సైనికుల భూములను ఇండ్లస్థలాలుగా ఇవ్వగలరని ఆల్వాల్ జంట నగరాల సైనికుల తరపున చేతులు జోడించి ప్రార్థిస్తున్నామన్నారు. సిఎం గ ప్రమనస్వీకారం చేసిన సందర్భంగా మాజీ సైనికుల సమస్యలపై స్పందించి ప్రకటన చేయాలని కోరారు.

# బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తాం - పువ్వాడ

ఖమ్మం, డిసెంబర్ 6::(నేటినిజం ప్రతినిధి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అనేక సంస్కరణలకు ఆద్యుడని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ , జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు కొనియాడారు. బుధవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గట్టయ్య సెంటర్ జిల్లా పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి వారు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు

.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను కేసీఆర్ ఆదర్శంగా తీసుకుని పాలన చేశారని అన్నారు. వారి స్ఫూర్తితోనే పేద, సామాన్యులకు సంక్షేమం, అభివృద్ధి చేరువ చేశారని అన్నారు. -

బీఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు, జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి(55) మృతి పట్ల జిల్లా పార్టీ అధ్యక్షుడు తాతా మధు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పలువురు ఘనంగా నివాళులు అర్పించారు. వారి మృతి పార్టీకి తీరని లోటని, సంపత్ రెడ్డి కుటుంబ సభ్యులకు తమ ప్రగడ సానుభూతిని తెలిపారు.జనగామ జిల్లా చిల్పూరు మండలం రాజవరం గ్రామానికి చెందిన సంపత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారుడిగా బీఆర్ఎస్ లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.వారి మరణం పట్ల విచారం వ్యక్తం చేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.

అనంతరం వక్తలు మాట్లాడుతూ.. ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసా వహిస్తామని, ఎన్నికలలో గెలుపు ఓటములు సాధారణమే అన్నారు.విజయాలు వచ్చినపుడు పొంగిపోవడం.. అపజయం వచ్చినపుడు కృంగిపోవడం తమ పార్టీ నైజం కాదన్నారు.పార్టీ నాయకులకు, కార్యకర్తలకు నేను, జిల్లా నాయకత్వం అన్ని వేళలా అండగా ఉంటామని, జిల్లా పార్టీ తరుపున మీకు తోడుగా ఉంటామని స్పష్టం చేశారు .

# దొడ్డిదారిన రాజధానిని విశాఖకు తరలింపు ను నిలిపి వేయాలి

## -ఎన్నికలకు మూడు నెలల ముందు ఉత్తరాంధ్ర వెనుకబాటు తనం గుర్తుకొచ్చిందా
## - ప్రభుత్వ ప్రదాన కార్యదర్శిని వెంటనే సస్పెండ్ చేయాలి
## -ఐహెచ్అర్ఏ ఆంధ్రప్రదేశ్ స్టేట్ సివిల్ రైట్స్ చేర్మెన్ తిరుపతి నాయుడు డిమాండ్

అమరావతి డిసెంబర్ 6 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: అమరావతే ఆంధ్రప్రదేశ్ రాజధాని అని కేంద్రం మరోసారి స్పష్టంగా చెప్పినప్పటికీ కేంద్రం మాటలు పట్టించుకోకుండా వైసీపీ ప్రభుత్వం, గౌరవ హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం కార్యాలయాల మార్పు కుదరదని చెప్పిన తీర్పు ను గౌరవించకుండా.. దొడ్డి దారిన జగన్ రాజధానిని విశాఖకు తరలింపు యోచనను విరమించుకోవాలని ఐహెచ్అర్ఏ ఆంధ్రప్రదేశ్ స్టేట్ సివిల్ రైట్స్ చేర్మెన్ కరణం తిరుపతి నాయుడు,శ్రీకాకులామ్ జిల్లా సివిల్ రైట్స్ చేర్మెన్ బురగాపు రాజేశ్వర రావు లు డిమాండ్ చేసారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి పర్యవేక్షణను కారణంగా చూపుతూ క్యాంపు కార్యాలయాల పేరుతో విశాఖకు ప్రభుత్వ కార్యాలయాలను తరలించవలసిన అవసరం ఏమి వచ్చిందని వారు ప్రశ్నించారు.. చట్ట పరంగా సాధ్యం కాదని తేలడంతో దొడ్డిదారి మార్గాలను జగన్ ఎంచుకున్నారని దుయ్యబట్టారు.ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇప్పటికైనా మీ కళ్లు తెరవాలని వారు డిమాండ్ చేసారు.. ఇప్పుడు ఎన్నికలకు మూడు నెలల ముందు ఉత్తరాంధ్ర వెనుకబాటు తనం గుర్తుకొచ్చిందా అని ప్రశ్నించారు.. మీ రాజధాని మాకొద్దు మహాప్రభో.. మా విశాఖలో మునుపటి ప్రశాంతతను మిగల్చాలని విశాఖ వాసులు వాపోతున్నారన్నారు.. విశాఖ ప్రజలు చాలా తెలివైన వారు.. మీ మాటలను నమ్మే పరిస్థితిలో లేరు.. మీరు చేస్తున్న మోసాన్ని విశాఖ వాసులు పసిగట్టేశారని, 2024 లో మీ ప్రభుత్వ పతనం ఇదే విశాఖ నుంచే ప్రారంభం అవుతుందని జగన్ మోహన్ రెడ్డి గుర్తుంచుకోవాలి" అని వారు హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం,హైకోర్ట్ ఆదేశాలను భేఖతర్ చేసి రాజధానిని విశాఖకు తరలింపుకు పూనుకున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రదాన కార్యదర్శిని వెంటనీ సస్పెండ్ చేయాలనీ తిరుపతి నాయుడు డిమాండ్ చేసారు.

# ఆహార ధాన్యాల కొరతను తీర్చడానికి పథకాల కలయిక

న్యూఢిల్లీ, డిసెంబర్ 6:దేశంలో ఆహార ధాన్యాల నిల్వ సామర్థ్యం కొరతను పరిష్కరించేందుకు ప్రభుత్వం 31.05.2023న పైలట్ ప్రాజెక్ట్‌గా రూపొందించడానికి "సహకార రంగంలో ప్రపంచంలోనే అతిపెద్ద ధాన్యం నిల్వ ప్రణాళిక" కోసం పథకాన్ని ఆమోదించింది. గోదాములు, కస్టమ్ హైరింగ్ సెంటర్, ప్రాసెసింగ్ యూనిట్లు, సరసమైన ధరల దుకాణాలు మొదలైన వాటితో సహా పీఏసీఎస్ స్థాయిలో వివిధ వ్యవసాయ మౌలిక సదుపాయాల కల్పనను ప్లాన్ చేస్తుంది. అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (ఏఐఎఫ్), అగ్రికల్చరల్ మార్కెటింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ స్కీమ్ (ఏఎంఐ), నబ్ మిషన్ ఆన్ అగ్రికల్చరల్ మెకనైజేషన్ (ఎస్ఎంఏఎం) మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ స్కీమ్‌ని ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ వంటి భారత ప్రభుత్వం (గవర్నమెంట్ ఆఫ్ ఇండియా) యొక్క వివిధ ప్రస్తుత పథకాల కలయిక ద్వారా (పీఎంఎఫ్ఎంఈ), ప్రధాన్ మంత్రి కిసాన్ సంపద యోజన (పీఎంకేఎస్వై) మరియు హార్టికల్చర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ మిషన్ (ఎంఐడీహెచ్ ) వంటివి ఇందులో ఉన్నాయి.

ప్రణాళికను సజావుగా మరియు ప్రభావవంతంగా అమలు చేయడం కోసం, సహకార మంత్రిత్వ శాఖ ఇంటర్-మినిస్టీరియల్ కమిటీ (ఐఎంసీ)ని ఏర్పాటు చేసింది. ఇది అవసరమైనప్పుడు మరియు కన్వర్జెన్స్ కోసం గుర్తించబడిన పథకాల మార్గదర్శకాలు/అమలు ప్రక్రియ పద్ధతులను సవరించడానికి అధికారం కలిగి ఉంది.

జాతీయ స్థాయి సమన్వయ కమిటీ (ఎన్ఎల్సీసీ) కూడా మంత్రిత్వ శాఖ/డిపార్ట్‌మెంట్‌లు, సంబంధిత కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీల నుండి ప్రణాళిక యొక్క మొత్తం అమలును మరియు అమలు పురోగతిని సమీక్షించడానికి సభ్యులతో ఏర్పాటు చేయబడింది.

ప్రాజెక్ట్ అమలును పర్యవేక్షించడానికి మరియు రాష్ట్ర స్థాయిలో ఇప్పటికే ఉన్న విధానాలు/ కార్యక్రమాలతో ఏకీకరణను నిర్ధారించడానికి, రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర సహకార అభివృద్ధి కమిటీ (ఎస్సీడీసీ) మరియు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో జిల్లా సహకార అభివృద్ధి కమిటీ (డీసీడీసీ) యూనిట్లు కూడా ఏర్పాటయ్యాయి.

నాబార్డ్, నాబార్డ్ కన్సల్టెన్సీ సర్వీసెస్ (నాబ్కాన్స్), సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ (సీడబ్ల్యూసీ), ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్సీఐ), నేషనల్ బిల్డింగ్స్ కన్స్ట్రక్షన్ కార్పొరేషన్ (ఎన్బీసీసీ) మద్దతుతో నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్సీడీసీ) వివిధ రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలలో పైలట్ ప్రాజెక్ట్‌ను అమలు చేస్తోంది. ప్రస్తుతం, 13 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలలోని 13 పీఏసీఎస్‌లలో నిర్మాణం ప్రారంభమైంది. రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలు మరియు నేషనల్ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వంటి వివిధ జాతీయ స్థాయి సమాఖ్యలు(నాఫెడ్) మరియు నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్సీసీఎఫ్) 1,711 పీఏసీఎస్లను పైలట్ ప్రాజెక్ట్‌లో చేర్చాలని గుర్తించాయి.

అంతేకాకుండా నిల్వ సామర్థ్యం యొక్క పూర్తి సామర్థ్య వినియోగాన్ని నిర్ధారించడానికి సహకార మంత్రిత్వ శాఖ (భారత ప్రభుత్వం యొక్క), ఆహార మరియు ప్రజా పంపిణీ శాఖ (భారత ప్రభుత్వ ఆధ్వర్యంలోని), ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఫుడ్ కార్పొరేషన్ఆఫ్ ఇండియా) మరియు నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్సీడీసీ) మధ్య ఒక అవగాహన ఒప్పందం కూడా కుదిరింది. ప్రాజెక్ట్ కింద ప్రాథమిక వ్యవసాయ రుణ సంఘాలు స్థాయిలో సృష్టించబడుతోంది.

ప్రాథమిక వ్యవసాయ రుణ సంఘాల స్థాయిలో కలుస్తున్న పథకాల కింద ప్రయోజనాలను పొందడం ద్వారా, ప్రాథమిక వ్యవసాయ రుణ సంఘాలు ఆహారధాన్యాలు మరియు ఇతర వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ కోసం గోడౌన్‌లు, మార్కెటింగ్ షెడ్‌లు, ఫార్మ్ మెషినరీ బ్యాంకులు, ప్యాకేజింగ్ యూనిట్లు, రైస్ మిల్లులు, పిండి మిల్లులు మొదలైన వాటిని ఏర్పాటు చేయగలదు. ప్రాథమిక వ్యవసాయ రుణ సంఘాల స్థాయిలో వికేంద్రీకృత నిల్వ సామర్థ్యాన్ని సృష్టించడం వల్ల రైతులకు ఈ క్రింది వాటితో సహా వివిధ ప్రయోజనాలు లభిస్తాయి:

వారు తమ ఉత్పత్తులను ప్రాథమిక వ్యవసాయ రుణ సంఘాలలో నిర్మించిన గోడౌన్‌లో నిల్వ చేయగలరు మరియు పంట యొక్క తదుపరి చక్రానికి బ్రిడ్జ్ ఫైనాన్స్ పొందగలరు మరియు వారు ఎంచుకున్న సమయంలో ఉత్పత్తులను విక్రయించగలరు లేదా వారి మొత్తం పంటను కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) వద్ద ప్రాథమిక వ్యవసాయ రుణ సంఘాలకు విక్రయించగలరు, ఇది వంటల అమ్మకాల బాధను నివారించేందుకు వీలు కల్పిస్తుంది.

వారు పంచాయతీ/గ్రామ స్థాయిలోనే వివిధ వ్యవసాయ ఇన్‌పుట్‌లు మరియు సేవలను పొందగలుగుతారు. వ్యాపారాన్ని వైవిధ్యపరచడం ద్వారా రైతులు అదనపు ఆదాయ వనరులను పొందగలుగుతారు. ఆహార సరఫరా నిర్వహణ గొలుసుతో అనుసంధానం చేయడం ద్వారా, రైతులు తమ మార్కెట్ పరిమాణాన్ని విస్తరించగలుగుతారు మరియు వారి ఉత్పత్తులకు మెరుగైన విలువను పొందగలుగుతారు.

ప్రాథమిక వ్యవసాయ రుణ సంఘాల స్థాయిలో తగినంత ఆహార ధాన్యాల నిల్వ సామర్థ్యాన్ని సృష్టించడం వలన పంట కోత అనంతర నష్టాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది, తద్వారా రైతులు మంచి ధరలను పొందగలుగుతారు.

ప్రాథమిక వ్యవసాయ రుణ సంఘాల సేకరణ కేంద్రం మరియు సరసమైన ధరల దుకాణాలు (ఎఫ్పీఎస్)గా పనిచేస్తాయి కాబట్టి, ఆహార ధాన్యాలను సేకరణ కేంద్రాలకు రవాణా చేయడం మరియు నిల్వలను తిరిగి గిడ్డంగుల నుండి ఎఫ్పీఎస్కి రవాణా చేయడం ద్వారా అయ్యే ఖర్చు కూడా ఆదా అవుతుంది.

పైన పేర్కొన్న వాటికి అదనంగా, ఈ ప్రణాళిక దేశవ్యాప్తంగా ఆహార భద్రతను నిర్ధారించడంలో సహాయపడుతుంది.

అలాగే, మల్టీ-స్టేట్ కోఆపరేటివ్ సొసైటీస్ యాక్ట్, 2002 ప్రకారం, ఒకే బ్రాండ్ పేరుతో మెరుగైన విత్తనాల సాగు, ఉత్పత్తి మరియు పంపిణీ కోసం ఒక కొత్త భారతీయ బీజ్ సహకారి సమితి లిమిటెడ్ (బీబీఎస్ఎస్ఎల్) ఒక గొడుగు సంస్థగా ఏర్పాటు చేయబడింది. ఈ సొసైటీ రైతులకు మెరుగైన విత్తనాల లభ్యతను పెంచుతుంది, పంటల ఉత్పాదకతను పెంచుతుంది మరియు రైతుల ఆదాయాన్ని పెంచుతుంది. సభ్యత్వం కోసం ఇప్పటి వరకు 8,200 దరఖాస్తులు వచ్చాయి. ఇంకా, ఆహారధాన్యాల కొరతను తీర్చడానికి వ్యవసాయ మంత్రిత్వ శాఖ చేపట్టిన కార్యక్రమాల వివరాలు అనుబంధంగా జతచేయబడ్డాయి.

లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానంలో సహకార మంత్రి శ్రీ అమిత్ షా ఈ విషయాన్ని తెలిపారు.

# 65 జిల్లా మరియు బ్లాక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్లకు విద్యా పరిపాలనలో ఆవిష్కరణలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 6:కేంద్ర విద్య మరియు నైపుణ్యాభివృద్ధి ఉ వ్యవస్థాపకత మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ ఈరోజు దేశవ్యాప్తంగా 65 మంది అత్యుత్తమ జిల్లా మరియు బ్లాక్ ఎడ్యుకేషన్ అధికారులకు విద్యా పరిపాలనలో (2020-21 ఉ 2021-22) ఆవిష్కరణలు మరియు మంచి అభ్యాసాలకు గాను జాతీయ అవార్డ్లను ప్రదానం చేశారు. న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ (ఎన్ఐఈపిఏ) ఛాన్సలర్ శ్రీ మహేష్ చంద్ర పంత్; పాఠశాల విద్య మరియు అక్షరాస్యత శాఖ సెక్రటరీ శ్రీ సంజయ్ కుమార్;ఎన్ఐఈపిఏ వైస్ ఛాన్సలర్ ప్రొ. శశికళ వంజరి; మరియు విద్యా మంత్రిత్వ శాఖ ఇతర అధికారులు మరియు ఉన్నతాధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్) మరియు హెడ్, ఎడ్యుకేషనల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ ఎన్ఐఈపిఏ ప్రొఫెసర్ కుమార్ సురేష్ ఈ కార్యక్రమం గురించి క్లుప్తంగా వివరణను అందించారు.

కార్యక్రమంలో ప్రసంగిస్తూ అవార్డులు పొందిన వారందరికీ శ్రీ ప్రధాన్ అభినందనలు తెలిపారు. విద్యార్థుల జీవితాలను సుసంపన్నం చేయడం పట్ల వారి అభిరుచిని మరియు పాఠశాలల్లో అభ్యాసాన్ని మరింత చైతన్యవంతం చేసేందుకు వినూత్న ప్రయత్నాలను మంత్రి ప్రశంసించారు. దేశవ్యాప్తంగా ఉన్న వినూత్న విద్యా కార్యక్రమాలు మరియు ఉత్తమ అభ్యాసాలను భాగస్వామ్యం చేయడానికి మరియు గుర్తించడానికి ఒక వేదికను సృష్టించినందుకుగాను ఎన్ఐఈపిఏని అభినందించారు. ఎన్ఐఈపిఏ అట్టడుగు స్థాయిలో స్ఫూర్తితో ఎన్ఈపి అమలును వేగవంతం చేయడానికి అలాగే పాఠశాల నిర్వాహకుల సామర్థ్యాలను పెంపొందించడానికి కూడా ప్రయత్నాలు చేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఎన్ఈపి 2020 సారాంశానికి అనుగుణంగా మన అమృత్ పీఠిని ప్రపంచ పౌరులుగా మార్చడానికి అలాగే 2047 నాటికి విక్షిత్ భారత్ దార్శనికతను సాకారం చేయడానికి లక్ష్యం మరియు ఉద్దేశ్యంతో కలిసి పనిచేయాలని శ్రీ ప్రధాన్ అందరినీ ప్రోత్సహించారు.

10 మిలియన్ల ఉపాధ్యాయులు మరియు 260 మిలియన్ల మంది విద్యార్థులను కలిగి ఉన్న భారతీయ విద్యా వ్యవస్థ విస్తారతను శ్రీ ప్రధాన్ వివరిస్తూ..ఈ వ్యవస్థలో నాయకత్వం, ఆవిష్కరణ, మంచి అభ్యాసాల పరిచయం మొదలైన వాటి ఆవశ్యకతను నొక్కి చెప్పారు. విద్యా నిర్వాహకులు మానవ వనరులను నిర్వహించే బాధ్యతను కలిగి ఉన్నందున వారు పోషించే ముఖ్యమైన పాత్రలను ఆయన హైలైట్ చేశారు అలాగే వారి వినూత్న పద్ధతులను విజయవంతంగా అమలు చేయడానికి వారిపై కొన్ని ప్రవర్తనా నియమావళిని విధించుకోవాలని సూచించారు.

ఎన్ఐఈపిఏ జిల్లా మరియు బ్లాక్-స్థాయి విద్యా అధికారుల కోసం విద్యా నిర్వహణలో ఆవిష్కరణలు ఉ మంచి అభ్యాసాలకు జాతీయ అవార్డును ఏర్పాటు చేసింది. ప్రభుత్వ విద్యా వ్యవస్థ పనితీరును మెరుగుపరచడం కోసం అట్టడుగు స్థాయిలో విద్యా పరిపాలనలో ఆవిష్కరణలు మరియు మంచి అభ్యాసాలను ప్రోత్సహించడానికి ఈ పథకం 2014లో ప్రారంభించబడింది. విద్యా పరిపాలన యొక్క క్షేత్ర స్థాయిలో విద్యా పరిపాలనలో ఆవిష్కరణలు మరియు మంచి అభ్యాసాల సంస్కృతి మరియు పర్యావరణ వ్యవస్థను సృష్టించడం ఈ కార్యక్రమ లక్ష్యం. అవార్డుల లక్ష్యాలలో జిల్లా మరియు బ్లాక్ స్థాయిలలో విద్యా పరిపాలనలో ఆవిష్కరణలు మరియు మంచి అభ్యాసాలను డాక్యుమెంట్ చేయడం మరియు వ్యాప్తి చేయడం కూడా ఉన్నాయి. ఎంపికైన అధికారులకు న్యూ ఢిల్లీలో ఎన్ఐఈపిఏ నిర్వహించిన విద్యా పరిపాలనలో ఆవిష్కరణలు మరియు మంచి అభ్యాసాలపై రెండు రోజుల జాతీయ కాన్ఫరెన్స్‌తో పాటు జాతీయ అవార్డు ప్రెజెంటేషన్ ఫంక్షన్‌లో అవార్డు/ ప్రశంసా పత్రాన్ని అందజేస్తారు. కాన్ఫరెన్స్‌లో పాల్గొనడానికి మరియు వారి ఆవిష్కరణలను ప్రదర్శించడానికి అభ్యర్థులను ఆహ్వానిస్తారు.

# ఉత్తరప్రదేశ్‌లో నూతన ఎ ఐ ఐ ఎం ఎస్ విస్తరణపై సమాచారం

న్యూఢిల్లీ, డిసెంబర్ 6:ప్రధాన్ మంత్రి స్వాస్థ్య సురక్ష యోజన (పి ఎం ఎస్ ఎస్ వై) కింద, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో రెండు ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎ ఐ ఐ ఎం ఎస్) స్థాపించబడ్డాయి, ఒకటి రాయ్‌బరేలీలో మరియు మరొకటి గోరఖ్‌పూర్‌లో, మరియు రెండూ పనిచేస్తున్నాయి. ఇప్పటి వరకు, పి ఎం ఎస్ ఎస్ వై పథకం కింద 22 ఎ ఐ ఐ ఎం ఎస్ లను (అనుబంధం -1) క్యాబినెట్ ఆమోదించింది.

ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ (పి ఎం - అభిమ్) కింద 1670 బిల్డింగ్-లెస్ సబ్ హెల్త్ సెంటర్లు, 674 అర్బన్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లు, 515 బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లు, 75 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లు మరియు 62 క్రిటికల్ కేర్ హాస్పిటల్ బ్లాక్‌లు స్కీమ్ వ్యవధిలో (ఎఫ్ వై 2021-22 నుండి ఎఫ్ వై 2025-26 వరకు) ఉత్తరప్రదేశ్ ఆమోదించబడ్డాయి. ఆమోదించబడిన మొత్తం ఆర్థిక వ్యయం రూ. 4965 కోట్లు.

పి ఎం ఎస్ ఎస్ వై యొక్క మరొక భాగం కింద, ఉత్తరప్రదేశ్‌లో సూపర్ స్పెషాలిటీ బ్లాక్ నిర్మాణం ద్వారా 11 ప్రభుత్వ వైద్య కళాశాలలను అప్‌గ్రేడ్ చేయడం ప్రారంభించబడింది. వీటిలో (1) ఎస్ జీ పీ జీ ఐ ఎం ఎస్ , లక్నో (2) ఐ ఎం ఎస్ లోని ట్రామా సెంటర్, బీ హెచ్ యూ, వారణాసి (3) జవహర్‌లాల్ నెహ్రూ మెడికల్ కాలేజీ, అలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయం, అలీఘర్ (4) ప్రభుత్వం. మెడికల్ కాలేజ్, ఝాన్సీ (5) బీ ఆర్ డి మెడికల్ కాలేజ్, గోరఖ్‌పూర్ (6) ఎం ఎల్ ఎన్ మెడికల్ కాలేజ్, అలహాబాద్ (7) ఎల్ ఎల్ ఆర్ ఎం మెడికల్ కాలేజ్, మీరట్ (8) ప్రభుత్వ వైద్య కళాశాల, ఆగ్రా (9) ప్రభుత్వ వైద్య కళాశాల, కాన్పూర్ (10) ఇన్స్టిట్యూట్‌లో ఎస్ ఎస్ బీ మెడికల్ సైన్సెస్ (ఐ ఎం ఎస్), బీ హెచ్ యూ, వారణాసి (11) ఆర్ ఐ ఓ, ఐ ఎం ఎస్, బీ హెచ్ యూ, వారణాసి లు ఉన్నాయి.

ఇప్పటి వరకు ఉత్తరప్రదేశ్‌కు కేంద్ర ప్రాయోజిత పథకం కింద ప్రస్తుతం ఉన్న జిల్లా/రిఫరల్ ఆసుపత్రులతో అనుబంధంగా ఉన్న 27 కొత్త మెడికల్ కాలేజీల స్థాపన కోసం కేంద్రం మరియు రాష్ట్రం మధ్య 60:40 నిష్పత్తిలో వ్యయ భాగస్వామ్యం తో ఆమోదించబడింది.

ఇప్పటి వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి 07 మెడికల్ కాలేజీలలో 432 ఎం బీ బీ ఎస్ సీట్ల పెంపుదల కొరకు మొత్తం ఆమోదిత వ్యయం రూ. 518.39 కోట్లు మరియు 12 మెడికల్ కాలేజీలో 556 పీజీ సీట్లకు కేంద్ర ప్రాయోజిత పథకం కింద కేంద్రం మరియు రాష్ట్రం మధ్య 60:40 నిష్పత్తిలో ఖర్చు భాగస్వామ్యంపై మొత్తం ఆమోదిత వ్యయం రూ. 375.92 కోట్లు.

జాతీయ ఆరోగ్య మిషన్ కింద, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ రాష్ట్రాలు/ యూ టి లు వారి ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ ప్లాన్‌లలో రాష్ట్రాలు/యూ టిలు అందించిన అవసరాల ఆధారంగా వారి ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలను బలోపేతం చేయడానికి వారి మొత్తం వనరుల పరిధి లోబడి ఆర్థిక మరియు సాంకేతిక సహాయాన్ని అందిస్తుంది.

కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ ఈరోజు రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానంలో ఈ విషయాన్ని తెలిపారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గందరగోళంలో ఉన్నారు..

## -"కేసీఆర్ సింహంలా బయటకు వస్తారు: ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ డిసెంబర్ 6 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గందరగోళంలో ఉన్నారని, బీఆర్ఎస్ సర్కార్ రావడం పెద్ద ఇబ్బంది కాదని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం నాడు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "కేసీఆర్ సింహంలా బయటకు వస్తారు. సమయం చెప్పలేము. బీఆర్ఎస్ పార్టీకి 39 సీట్లు .. మా మిత్ర పక్షం ఎంఐఎం పార్టీకి 8 సీట్లు.. కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకంగా ఉన్న బీజేపీ పార్టీ సీట్లను, కాంగ్రెస్ పార్టీలో ఉన్న కొంతమంది అసంతృప్తులను కూడా కలిపితే 56 సీట్లవుతాయి. సింహం రెండడుగులు వెనక్కి వేస్తోందంటే... వేటకు సిద్ధమైనట్టే. కేసీఆర్ అనే సింహం త్వరలోనే బయటకు వస్తుంది. ఎవరూ అధైర్యపడొద్దు" అని కడియం శ్రీహరి ఈ వ్యాఖ్యలు చేశారు.

# చీఫ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆఫీసర్స్ డీప్ డైవ్ శిక్షణ కార్యక్రమం

న్యూఢిల్లి, డిసెంబర్ 6:సైబర్ సురక్షిత్ భారత్ చొరవ కింద సైబర్-క్రైమ్ గురించి అవగాహన కల్పించడం మరియు పెరుగుతున్న సైబర్ విపత్తును ఎదుర్కోవడానికి తగిన భద్రతా చర్యలను నిర్ధారించడానికి ఎంఈఐటీవై పలు కార్యక్రమాలను చేపడుతోంది. ఇందులో భాగంగా అన్ని ప్రభుత్వ విభాగాలలోని చీఫ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆఫీసర్లు (సీఐఎస్ఓలు) మరియు ఫ్రంట్‌లైన్ ఐటీ అధికారుల సామర్థ్యాలను పెంపొందించే లక్ష్యంతో శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తోంది. సంస్థలు మరియు వారివారి డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లను రక్షించుకోవడానికి మరియు సైబర్-దాడులను ఎదుర్కోవడంలో భవిష్యత్తులో సిద్ధంగా ఉండటానికి వీలుగా వీటిని రూపొందించింది. నేషనల్ ఇ-గవర్నెన్స్ డివిజన్ (ఎన్ఈజీడీ) తన కెపాసిటీ బిల్డింగ్ పథకం కింద బీహార్, హిమాచల్ ప్రదేశ్, కేరళ, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ మరియు కొత్త రాష్ట్రాల నుండి కలుపుకొని 31 మంది పాల్గొనే 40వ సీఐఎస్ఓ డీప్-డైవ్ శిక్షణా కార్యక్రమాన్ని డిసెంబర్ 4-8, 2023 వరకు నిర్వహిస్తోంది. న్యూఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. కార్యక్రమ ప్రారంభ సెషన్‌లో ప్రముఖులు - శ్రీ ఎస్ కృష్ణన్, సెక్రటరీ, మైటీ; శ్రీ ఎన్.ఎన్. త్రిపాఠి, డీజీ-ఐఐపీఏ మరియు మైటీ, ఎన్ఈజీడీ ఉ ఐఐపీఏ నుండి ఇతర సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు. ఇటీవలి కాలంలో పెరుగుతున్న సైబర్-దాడుల ప్రస్తుత దృష్టాంతంలో సైబర్ భద్రత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, శ్రీ ఎస్ కృష్ణన్ డిజిటల్ యుగంలో దుర్బలత్వాలను ఎత్తిచూపారు, ఏ సంస్థలోనైనా, ముఖ్యంగా సమాచార భద్రత కోసం సైబర్ భద్రతా వ్యూహాలను రూపొందించడంలో సీఐఎస్ఓ అధికారుల కీలక పాత్రను నొక్కి చెప్పారు. సాంకేతిక పురోగతుల కంటే ముందంజలో ఉండటంలో సీఐఎస్ఓ అనివార్యమైన పాత్రను ఆయన ప్రస్తావించారు. ఈ సంస్థ అధికారులు తమ సంస్థల సైబర్ భద్రతా ప్రయత్నాలకు మద్దతునిస్తూ.. వినూత్నంగా మరియు భవిష్యత్తు సవాళ్లకు తగ్గట్టుగా ఆలోచించాలంటూ ప్రోత్సహించారు. తన ప్రసంగంలో 5ఉ మరియు 6ఉ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల ద్వారా ఎదురయ్యే సవాళ్లను నావిగేట్ చేయడంలో టెలికమ్యూనికేషన్ శాఖ పాత్రను కూడా అతను గుర్తుచేశారు. సైబర్ రెసిలెంట్ ఎకో సిస్టమ్‌ను రూపొందించడానికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వ విభాగాలకు అవగాహన కల్పించడం, సామర్థ్యాన్ని పెంపొందించడం, ఈ దిశగా చర్యలను ప్రారంభించడం ఈ కార్యక్రమం ఉద్దేశం. ఈ కార్యక్రమం వివిధ ప్రభుత్వాల సేవలను సమగ్రంగా అందించడం కోసం డిజిటల్ ఇండియా ప్రోగ్రామ్‌ను ముందుకు తీసుకెళ్లడంలో సైబర్ భద్రత మరియు భద్రతపై పాల్గొనేవారికి అవగాహన కల్పించడం మరియు దిశానిర్దేశం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. పౌరులకు సేవలు, సైబర్ భద్రత గురించి సమగ్ర సమాచారం జ్ఞానం మరియు అవగాహనను అందించడం, అవగాహనను వ్యాప్తి చేయడం, సామర్థ్యాలను పెంపొందించడం అలాగే ప్రభుత్వ విభాగాలు వారి సైబర్ పరిశుభ్రత, రక్షణ మరియు భద్రతను పెంపొందించుకొనేలా చేయడం.

# బిఆర్ అంబేద్కర్‌కు నేతల ఘన నివాళి



హైదరాబాద్ డిసెంబర్ 6 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి పురస్కరించుకొని ఎల్బినగర్ చౌరస్తాలో గల బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పలువురు టిఆర్ఎస్ నేతలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేత్కర్ సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రమేష్,ఏర్పుల యాదయ్య, గంగం శివ శంకర్, పెంటయ్య,అక్కిరెడ్డి శోబా రెడ్డి ,ఏ.లతా, సంగీత, నిర్మల,లక్ష్మి ప్రసన్న, శోబా రాణి తదితరులు పాల్గొన్నారు.,

# బహుళ రాష్ట్ర సహకార సంఘాల ఆడిట్

అమరావతి, డిసెంబర్ 6:బహుళ రాష్ట్ర సహకార సంఘాలలో పాలనను బలోపేతం చేసి, పారదర్శకతను పెంపొందించి, జవాబుదారీతనాన్ని పెంచడం, ఎన్నికల ప్రక్రియను సంస్కరించడం కోసం ప్రస్తుతం అమలులో ఉన్న చట్టానికి అనుబంధంగా ఉంచేందుకు, 97వ రాజ్యాంగ సవరణలోని అంశాలను పొందుపరిచేందుకు బహుళ-రాష్ట్ర సహకార సంఘాలు (ఎంఎస్‌సిఎస్) (సవరణ) చట్టం ఉ నిబంధనలు, 2023ను 03.08.2023 ఉ 04.08.2023న నోటిఫై చేయడం జరిగింది.

బహుళ రాష్ట్ర సహకార సంఘాల ఆడిట్ ప్రక్రియను బలోపేతం చేసేందుకు దిగువన పేర్కొన్న అంశాలను ప్రత్యేకంగా ప్రవేశపెట్టడం జరిగింది:

సెంట్రల్ రిజిస్ట్రార్ ఆమోదించిన ఆడిటర్ల ప్యానెల్ నుంచి ఆడిటర్ల ప్యానెల్ నుంచి 500 కోట్ల రూపాయలకన్నా ఎక్కువ టర్నోవర్ / డిపాజిట్లు గల బహుళ-రాష్ట్ర సహకార సంఘాలకు ఏకకాల ఆడిట్ ప్రొవిజన్‌ను ప్రవేశపెట్టారు. ఏకకాల ఆడిట్ అన్నది మోసం లేదా అక్రమాలు ఉంటే ముందుగానే గుర్తించేలా చేసి, తక్షణం పరిస్థితిని చక్కదిద్దుకునే అవకాశాన్ని కల్పిస్తుంది.

బహుళ రాష్ట్ర సహకార సంఘాల కోసం దిగువన పేర్కొన్న రెండు ప్యానెళ్ళ ఆడిటర్లను 2023-24 ఆర్థిక సంవత్సరానికి నోటిఫై చేశారు:

చట్టబద్ధమైన ఆడిట్‌ను నిర్వహించడం కోసం ఐదువందల కోట్ల రూపాయల వరకు వార్షిక టర్నోవర్/ డిపాజిట్ (ఏదైనా) కలిగి ఉన్న బహుళ రాష్ట్ర సహకార సంఘాల కోసం ఆడిటర్ల ప్యానెల్

చట్టబద్ధమైన, ఏకకాలిక ఆడిట్‌ను నిర్వహించడం కోసం ఐదువందల కోట్ల రూపాయల వార్షిక టర్నోవర్/ డిపాజిట్ (ఏదైనా) కలిగి ఉన్న బహుళ రాష్ట్ర సహకార సంఘాల కోసం ఆడిటర్ల ప్యానెల్

బహుళ రాష్ట్ర సహకార సంఘాల కోసం కేంద్ర ప్రభుత్వం అకౌంటింగ్ ఉ ఆడిటింగ్ ప్రమాణాలను నిర్ణయించడానికి ఒక నిబంధనను కూడా ప్రవేశపెట్టడం జరిగింది.

ఈ సమాచారాన్ని లోక్‌సభలో ఒక ప్రశ్నకు జవాబుగా సహకారశాఖ మంత్రి శ్రీ అమిత్ షా వెల్లడించారు.

# వివిధ మంత్రిత్వ శాఖలు/విభాగాల మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అమలుపై ప్రత్యేక సమీక్ష

న్యూఢిల్లీ, డిసెంబర్ 6:పీఎం గతిశక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ 61వ నెట్‌వర్క్ ప్లానింగ్ గ్రూప్ (ఎన్పీజీ ) సమావేశం పరిశ్రమ, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక శాఖ ప్రత్యేక కార్యదర్శి (లాజిస్టిక్స్) శ్రీమతి సుమితా దావ్రా అధ్యక్షతన జరిగింది. 2023 డిసెంబర్ 1 న న్యూఢిల్లీలో జరిగిన సమావేశంలో(తి)పీఎం గతిశక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ కింద చేపట్టిన, ప్రతిపాదిత ఆర్థిక మండలాల మ్యాపింగ్ (తితి) గుర్తించిన 100 ప్రధాన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు అమలు జరుగుతున్న తీరును సమీక్షించింది.

రోడ్డు రవాణా ,రహదారుల మంత్రిత్వ శాఖ, రైల్వే మంత్రిత్వ శాఖ, ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ, విద్యుత్ మంత్రిత్వ శాఖ, టెలికమ్యూనికేషన్స్ శాఖ, ఫార్మాస్యూటికల్స్ శాఖ, మత్స్య మంత్రిత్వ శాఖ , సంబంధిత మంత్రిత్వ శాఖలు/లు, పశు సంవర్ధక మరియు పాడి పరిశ్రమ, ఎలక్ట్రానిక్స్,ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ, నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ, నీతి ఆయోగ్ కు చెందిన దాదాపు 60 మంది అధికారులు సమావేశానికి హాజరయ్యారు.

పీఎం గతిశక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ కింద చేపట్టిన ప్రాజెక్టుల వివరాలను డీపీఐఐటీ ప్రత్యేక కార్యదర్శి (లాజిస్టిక్స్) కార్యదర్శి వివరించారు. వివిధ మంత్రిత్వ శాఖలకు చెందిన 39 ప్రాజెక్టులు, రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలలో 36 ప్రాజెక్టులు అమలు జరుగుతున్నాయని, కేంద్ర మంత్రిత్వ శాఖలు మరియు రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 1463 డేటా లేయర్‌లను అప్‌లోడ్ చేస్తున్నామని, సాధనాల అభివృద్ధి, సాధించిన విజయాల వివరాలను డీపీఐఐటీ ప్రత్యేక కార్యదర్శి వివరించారు. వంటి పీఎం గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ కింద చేపట్టిన కార్యక్రమాల్లో 8 ఉత్తమ విధానాలను గుర్తించి 2023 అక్టోబర్ 13న 'కాంపెండియం ఆఫ్ పీఎం గతిశక్తి' ను ఆవిష్కరించామని తెలిపారు.

2023-24 ఆర్థిక సంవత్సరంలో ప్రాధాన్యతా క్రమం కింద మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం చేపట్టాల్సిన ప్రాజెక్టులను పీఎం గతిశక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ కింద వివిధ మంత్రిత్వ శాఖలు గుర్తించాయి రవాణా , ఓడరేవులు, బొగ్గు, ఉక్కు, ఎరువులు మరియు ఆహార ధాన్యాల రంగాలకు పూర్తి స్థాయిలో రవాణా సౌకర్యాలు కల్పించేందుకు 2023-24 ఆర్థిక సంవత్సర బడ్జెట్ లో వంద ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వం 75,000 కోట్ల రూపాయలు కేటాయించింది.

పీఎం గతిశక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ కింద సమగ్రమైన మౌలిక సదుపాయాల ప్రణాళిక కోసం, సమగ్ర అభివృద్ధి సాధించడానికి వివిధ మంత్రిత్వ శాఖలు/ విభాగాలు 1300 పైగా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు చేపట్టాలని నిర్ణయించాయని ప్రత్యేక కార్యదర్శి (లాజిస్టిక్స్) తెలిపారు. జౌళి మంత్రిత్వ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన పీఎం మిత్రా పార్కులు, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మెగా ఫుడ్ పార్కులు, ప్రత్యేక ఆర్థిక మండళ్లు ,ఇప్పటికే ఉన్న, ప్రతిపాదిత ఆర్థిక మండలాల మ్యాపింగ్ చేపట్టాల్సి ఉంటుందని శ్రీమతి సుమితా దావ్రా పేర్కొన్నారు.

వివిధ మంత్రిత్వ శాఖలు/ విభాగాల అధికారులు ప్రాజెక్టుల తాజా పరిస్థితిని వివరించారు. పీఎం గతిశక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ పోర్టల్‌లో మంజూరు చేసిన 8 పీఎం మిత్ర పార్కుల మాపింగ్ ను జౌళి మంత్రిత్వ శాఖ పూర్తి చేసింది. 129 ఫార్మా క్లస్టర్లు మరియు 23 మెడికల్ డివైజ్ క్లస్టర్ ప్రాజెక్ట్‌లను విజయవంతంగా పూర్తి చేసినట్లు ఫార్మాస్యూటికల్స్ విభాగం నివేదించింది. భారతదేశంలోని అన్ని శిక్షణా సంస్థలను పశు సంవర్ధక,పాడి పరిశ్రమ శాఖ మ్యాప్ చేసింది. మౌలిక సదుపాయాలు కల్పించడానికి చేపట్టిన ప్రధాన ప్రాజెక్టుల వివరాలను, పూర్తి చేసిన ప్రాజెక్టుల వివరాలను రైల్వే మంత్రిత్వ శాఖ, రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ అందించాయి. 13 గుర్తించబడిన ప్రాజెక్ట్‌లపై నవీకరణ వివరాలను నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అందించింది. బహుళ రవాణా ప్రాజెక్టుల నిర్మాణం, అన్ని ప్రాంతాలకు రవాణా సౌకర్యం కల్పించడానికి పీఎం గతిశక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ పోర్టల్ వినియోగంపై ప్రదర్శన ఏర్పాటు చేశారు. . ఇతర మంత్రిత్వ శాఖలు/ విభాగాలు తమ సంబంధిత ప్రాజెక్ట్‌లపై తాజా వివరాలు అందించాయి.

ప్రాజెక్ట్‌ల వ్యాపింగ్‌లో సాధించిన గణనీయమైన పురోగతిపై శ్రీమతి సుమితా దావ్రా సంతృప్తి వ్యక్తం చేశారు. పూర్తి స్థాయిలో రవాణా సౌకర్యాలు అభివృద్ధి చేయడానికి, ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలను గుర్తించడానికి పీఎం గతిశక్తి పోర్టల్‌ను విస్తృతంగా ఉపయోగించాలని సమావేశంలో నిర్ణయించారు. పీఎం గతిశక్తి కింద గుర్తించబడిన ప్రాజెక్ట్‌లు ఆర్థిక కార్యకలాపాలకు ప్రోత్సాహం అందించి,, వస్తువులు, సేవల రవాణాను సులభతరం చేయడం, మెరుగైన ఉత్పాదకత సాధించడానికి మౌలిక సదుపాయాల అభివృద్ధికి డిమాండ్-ఆధారిత విధానం కోసం పెట్టుబడులను ఆకర్షించడానికి ఉపయోగపడతాయి.

# అంబేత్కర్ వర్ధంతి పురస్కరించుకొని పేదలకు ఛీరలు,బట్టలు, పంపిణీ

రంగా రెడ్డి డిసెంబర్ 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్);రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేత్కర్ వర్ధంతి, సెయింట్ నికోలస్ సంత్ క్లాజ్ విందు రోజు పురస్కరించుకొని రంగా రెడ్డి జిల్లా ఉప్పరపల్లి లో టాటా మణి ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక ఛైర్‌పర్సన్ జ్యోతి కాకుమాను జ్యోతి ఆద్వర్యం లో 300 మంది పేదలకు ఛీరలు,బట్టలు, పంపిణీ మరియు ఆహారాన్ని పంపిణీ చేశారు. అన్ని ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు బి.శ్రీనివాస రెడ్డి, పి.ఉషా రాణి, కె.ప్రవీణ్ కుమార్, జి.రాజు, టి.శేషు, ఎం. శ్రీలక్ష్మి, ప్రేమలత, కడారి అన్నపూర్ణ యాదవ్, కొమ్ము ప్రవీణ్ కుమార్, కొమ్ము జాయ్, జి రామారావు తదితరులు పాల్గొన్నారు.